నవతెలంగాణ
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం 5 ఫిబ్రవరి 2023



భూ వివాదంపై ఆర్డీవో విచారణ



నవతెలంగాణ కొండపాక

కుకునూరుపల్లి గ్రామంలో ఇటీవల తలెత్తిన భూ వివాదం సమస్యపై గజ్వేల్ ఆర్డీవో విజయానంద రెడ్డి శనివారం విచారణ చేశారు. తాము కొనుగోలు చేసిన భూమిని మళ్లీ పౌతి చేసుకోవడంతో గ్రామానికి చెందిన ఈగ శంకరయ్య తోపాటు నరేందర్ తదితరులు తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. తాహసిల్దార్ నిర్లక్ష్యంగా, ఏకపక్షంగా వ్యవహరిస్తుందని గురువారం ధర్నా రాస్తారోకో ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన తెలిసిందే. ఈ విషయంపై ఆర్డీవో విచారణ చేశారు. భూ వివాదానికి సంబంధించిన ఈగ శంకరయ్య, నరేందర్ , కమలమ్మలను వారి వద్ద గల వివరాలు సేకరించారు . రికార్డులను, డాక్యుమెంట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచారణలోని పూర్తి విషయాలను జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేస్తానని తెలిపారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి: సీపీ



నవతెలంగాణ-జగదేవపూర్

ప్రజలకు అందుబాటులో ఉండాలని సీపీ ఎన్.శ్వేత పోలీసు అధికారులకు సూచించారు. శనివారం ఆమె జగదేవపూర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. పరిసరాల్లో నాటిన మొక్కలను పరిశీలించారు. కేసులను త్వరగా పరిశీలించి పరిష్కరించాలని ఎస్ఐ కృష్ణమూర్తికి సూచించారు. రికార్డులను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. కేసుల నమోదు గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. జగదేవపూర్ మండల కేంద్రంలో నూతనంగా నేను సైతం, కమ్యూనిటీ ద్వారా ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి రమేష్, గజ్వేల్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ కృష్ణమూర్తి, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలపై అసెంబ్లీలో..


మాటల యుద్ధం



- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఇచ్చిన హామీల కరపత్రాన్ని చదివిన కేటీఆర్
- ప్రభుత్వ హామీలను ప్రస్తావించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు
- బీఆర్ఎస్ పథకాలను పొగిడిన జగ్గారెడ్డి
- అసెంబ్లీలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యేల ప్రసంగాలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల వేళ ప్రజలకిచ్చిన హామీలపై అసెంబ్లీ సమావేశాల్లో ఆసక్తికరమైన చర్చ జరిగింది. మ్యానిఫెస్టోలో చెప్పిన పలు హామీలు అమలు కావడం లేదని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో నీవిచ్చిన హామీలేమాయే అంటూ మంత్రి కేటీఆర్ రఘునందన్‌రావు వేసిన కరపత్రాన్ని అసెంబ్లీలో చదివి వినించారు. 'అలవిగాని హామీలివ్వడం బీజేపీకి అలవాటులేదని చెప్పిన రఘున్న దుబ్బాకలో ఇచ్చిన హామీల గురించి మర్చిపోయావా అంటూ దెప్పిపొడిచారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాత్రం సంగారెడ్డికి మెడికల్ కళాశాల మంజూరు, కేసీఆర్ కిట్ పథకం బాగున్నాయంటూ కితాబిచ్చారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేందుకు శనివారం జరిగిన చర్చల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువు ఎమ్మెల్యేలు ప్రసంగించారు. బీజేపీ తరపున దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, కాంగ్రెస్ నుంచి సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యేలు లేవనెత్తిన పలు అంశాలపై ప్రభుత్వం తరపున సమాధానాలను ఐటీ మంత్రి కేటీఆర్ ఇచ్చారు. ఆ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు గురించి కూడా ఆసక్తికరమైన ప్రస్తావన వచ్చింది. జగ్గారెడ్డి ప్రభుత్వ పథకాలను అభినందించక తప్పదంటూ ముఖస్తుతిగానే మాట్లాడారు.



రఘునందన్ వేసిన కరపత్రంపై అసక్తికర చర్చ

2020లో జరిగిన దుబ్బాక ఉప ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసిన రఘునందన్‌నావు ప్రజలకిచ్చిన హామీల గురించి అసెంబ్లీలో చర్చకు వచ్చింది. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు విమర్శించారు. కేంద్ర బడ్జెట్ గురించి సానుకూలంగా మాట్లాడిన రఘునందర్‌నావు 'అలవిగాని హామీలివ్వడం బీజేపీకి అలవాటులేదు' అన్నారు. ఆ విషయాన్ని మంత్రి కేటీఆర్ గుర్తు చేస్తూ దుబ్బాక ఎన్నికల్లో రఘునందన్‌రావు ప్రజలకిచ్చిన హామీల కరపత్రాన్ని అసెంబ్లీలో సభ్యులందరికీ చూపుతూ అందులో ఉన్న విషయాన్ని చదివి వినిపించారు. ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేల భృతి, రైతులకు ఉచిత ఎరువులు, ఉచిత కార్పొరేట్ పాఠశాల, ఆసుపత్రి, దుబ్బాకకు అవుటర్ రింగ్‌రోడ్డు, మిరుదొడ్డి, చేగుంటలో డిగ్రీ కళాశాల, పరిశ్రమల ఏర్పాటు, ప్రతి ఊరిలో సీసీ ధాన్యం కళ్లాలు, ఉచిత పుస్తెమట్టెలు, బట్టలు, గల్ఫ్ బాధితులకు సహాయ కేంద్రం ఏర్పాటు వంటి హామీలేవీ అమలు కాలేదంటూ మంత్రి హెద్దేవ చేశారు. నీ కరపత్రాన్ని దుబ్బాక నియోజకవర్గంలో ఇంటింటింకీ పంచుతామన్నారు. కరపత్రాన్ని ఎన్‌లార్జ్ చేసి అసెంబ్లీలో ప్రదర్శించడం చర్చనీయాంశమైంది.

ప్రభుత్వ హామీల విస్మరణపై రఘునందన్ దాడి

ఎన్నికల వేళ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన కొన్ని హామీలు కూడా అమలు కావడంలేదంటూ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రభుత్వంపై మాటల దాడి చేశారు. గ్రేటర్ ఎన్నికల్లో హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల కట్టిస్తామని కేటీఆర్ ఇచ్చిన హామీని గుర్తు చేశారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇవ్వట్లేదని, రుణమాఫీ కాలేదని, గడిసెలున్నోళ్లందరికీ ఇళ్లు కట్టివ్వలేదని గుర్తు చేశారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో స్థలమున్న పేదలకు రూ.5 లక్షలు ఇస్తామని కేటీఆర్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. దాన్ని పెంచాల్సింది పోయి రూ.3 లక్షలిస్తామనడం ఏంటన్నారు. మల్లన్నసాగర్‌లో ముంపు బాధిత మత్స్యకారులకు చేపల్ని పట్టుకునే అవకాశం ఎందుకివ్వట్లేదని నిలదీశారు. సిద్దిపేట, గజ్వేల్‌కు వందల కోట్ల నిధులిస్తున్న మంత్రి హరీశ్‌రావు పక్కనే ఉన్న దుబ్బాకకు కూడా ఇవ్వాలి కథా అని అడిగారు.

ప్రభుత్వ పథకాలు అభినందనీయమే

గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపేందుకు కాంగ్రెస్ తరపున మాట్లాడిన ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి బీఆర్ఎస్ పథకాల్ని అభినందిచారు. కేటీఆర్ కిట్ పథకం చాలా మంచిదన్నారు. సంగారెడ్డిలో మెడిక్ కళాశాల పెట్టాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేగా మూడేళ్ల కొట్లాడిన నా నియోజకవర్గంలో కళాశాల మంజూరు చేసినందున సీఎంకు కృతజ్ఞతలంటూ పొగిడారు. క్యాన్సర్ పేషెంట్ల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

లోక్ అదాలతోను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

ఈ నెల 11న జరిగే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ అన్నారు. శనివారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన స్థానిక కోర్ట్ కాంప్లెక్స్ లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. మళ్లీ అవే కేసులు పునరావృతం కాకుండా చూడాలని పోలీసులకు సూచించారు.

వారంరోజులుగా హైనా దాడులు

నవతెలంగాణ-చేర్యాల

మండలంలోని పలు గ్రామాలలో గత వారం రోజులుగా పశువుల పాక లో కట్టేసి ఉన్న దూడలపై హైనా దాడులు చేస్తూ కలకలం రేపుతోంది. శుక్రవారం రాత్రి మండలంలోని వీరన్నపేటలో గ్రామానికి చెందిన పొన్నబోయిన కృష్ణమూర్తి అనే రైతు తన వ్యవసాయ బావి వద్ద పశువుల పాక లో కట్టేసి ఉంచిన దూడపై హైనా దాడి చేసి తీవ్రంగా గాయపర్చడంతో చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుందని రైతు తెలిపాడు. వరుసగా గత వారం రోజులుగా గేదేలపై దాడులు చేసి చంపేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రత్యేక చర్యలు చేపట్టి గేదేలపై దాడులు జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. వేల విలువ చేసే గేదెలను చంపుతుండడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ మండలంలోని ర్యాకల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సత్యసాయి సేవా సమితి ఖేడ్ కన్వీనర్ బి.వెంకటేశం చారి, సేవాసమితి సభ్యులు బి.దివ్య సహకారంతో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు తదితర సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖర్ ఆచార్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయాలు కల్పించాలి



నవ తెలంగాణ-మద్దూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించాలని ఎస్ఎఫ్ఐ చైర్యాల్ డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆముదాల రంజిత్‌రెడ్డి, సుద్దాల భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల మోడల్ స్కూల్‌కు వచ్చే విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్న భోజన వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులను ఏకం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థులు గొల్ల సంజు యాదవ్ , అనిల్ , లిఖిత్, కార్తీక, రామ్ చరణ్, నితిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నవ తెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని శ్రీ వాణి టెక్నో స్కూల్‌లో స్వయం పాలనా దినోత్సవాన్ని విద్యార్థులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. డీఈవోగా జె.శ్రీవైష్ణవి, ప్రధానోపాధ్యాయులుగా ఎం.గణేష్, కరెస్పాండెంట్‌గా డి.సాత్విక్ వ్యవహరించారు. బి.రవళి, శశిధర్‌రెడ్డి, ఆర్.శివకుమార్, పి.దీపిక, కె. స్పందన, జె. అమూల్య ఉపాధ్యాయులుగా బోధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల అందించారు. ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్

దామరకుంట గ్రామానికి చెందిన ఎం.డీ ఇమామ్(62) ఇటీవల మృతి చెందాడు. శనివారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్‌రెడ్డి పరామర్శించి, రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఎంపీటీసిలు ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్, సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు మహేష్ యాదవ్, నర్సింలు, బాలచంద్రం, సంతోష్, సాయికుమార్ గౌడ్, తదితరులున్నారు.

కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లాలో 69 బృందాలతో కంటి పరీక్షలు
- 1,59,053 మందికి కంటి పరీక్షలు పూర్తి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. జిల్లాలో 17,11,685 మందికి కంటి పరీక్షల నిర్వహణ లక్ష్యంగా 69 బృందాలతో జనవరి 19 నుంచి సోమవారం నుంచి శుక్రవారం వరకు రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కంటి వెలుగు శిబిరాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 3 నాటికి జిల్లాలో 1,59,053 మందికి కంటి పరీక్షలు చేసినట్లు తెలిపారు. 22,274 మందికి రీడింగ్ గ్లాసెస్ ఇచ్చామన్నారు. 17,600 మందికి ప్రిస్క్రైబ్డ్ అద్దాలు అవసరమని గుర్తించామన్నారు. ప్రిస్క్రిబ్ అద్దాలను వెంటనే ఆర్డర్ చేస్తున్నామన్నారు. జిల్లాలో 41 గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలోని 17 వార్డులలో పూర్తి స్థాయిలో కంటి పరీక్షలు నిర్వహించామన్నారు.

అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



నవతెలంగాణ-రామచంద్రాపురం

భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధి లోని వెలిమలతండా, కొల్లూరులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ, ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా దళితుల కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దేశంలోనే సంచలనం సృష్టించారన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా మూడు గ్రామాల్లో దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి, వారి అభివృద్ధికి సంపూర్ణ తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. దీంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులోను దళితులకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, భారత రాష్ట్ర సమితి మున్సిపల్ అధ్యక్షుడు రాగం దేవేందర్ యాదవ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, దళిత సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మగ్దూమ్ మొహియొద్దీన్ జయంతి



నవతెలంగాణ-సదాశివపేట

స్వాతంత్ర్య సమరయోధులు, నిజాం రాచారిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన యోధులు, ట్రేడ్ యూనియన్ వ్యవస్థాపకులు కామ్రేడ్ మగ్దూమ్ మొహియొద్దీన్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి సీఎస్ శంకరప్ప ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మగ్దూమ్ మొహియొద్దీన్ ఆశయాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు షఫీద్దీన్, సాదకలీ, ముస్తఫా, యాకుబలీ, పాండు, సీపీఐ కార్యదర్శి పి.వినోద, లక్ష్మీ, అనుసూజ, బుజ్జమ్మ, పూలమ్మ, శంకరమ్మ, రహీమాబేగం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ కాన్సర్ దినోత్సవం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రపంచ క్యాన్సర్ (పుట్టకురుపు) దినోత్సవం నిర్వహించారు. బాటనీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి అనూరాధ, ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాడి పద్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాడికరుణాకర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సజ్జనార్ కృషితో ఆర్టీసీ అభివృద్ధి



నవతెలంగాణ-నారాయణఖేడ్

సజ్జనార్ కృషితో ఆర్టీసీ సంస్థ అభివృద్ధి చెందుతోందని ప్రిన్సిపాల్ కళింగ కృష్ణకుమార్ పేర్కొన్నారు. నారాయణఖేడ్ డిపోలో హెయిర్‌బస్ డ్రైవర్లకు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డిపో మేనేజర్ మల్లేషయ్య, సహాయ మేనేజర్ ప్రవీణ్ కుమాం, మెకానికల్ ఇంజనీర్ ధనుంజయ్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళింగ కృష్ణ కుమార్ డ్రైవర్లకు పలు విషయాలను వివరించారు. బస్సు నడిపేటప్పుడు డ్రైవర్లు టెన్షన్‌కు గురికావొద్దన్నారు. కార్యక్రమంలో ఎస్టీఐ నందులాల్, లెక్చరర్ విష్ణువర్ధన్, భాస్కర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

అరులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- 9న చలో హైదరాబాద్
- సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం.యాదగిరి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం ఈ నెల 9న హైదరాబాదులో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి ఎం.యాదగిరి కోరారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ వ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు, అర్హులందరికీ ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదలందరికీ అర్హులందరికీ డబుల్‌బెడ్ రూమ్ నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారన్నారు. నేటికీ లక్షల సంఖ్యలో పేదలు ఇండ్లు లేక పూరిగుడిసెలో నివాసం ఉంటున్నారని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ వర్తించే ఇవ్వడానికి ప్రభుత్వం కసరత్తు చేయాలన్నారు. ఈ బడ్జెట్ సమావేశంలో అత్యధిక నిధులు కేటాయించి ఇండ్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చాలని కోరారు. ఇప్పటికే ఇండ్ల కోసం లక్షల సంఖ్యలో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నా వాటిని పరిగణలోకి తీసుకొని పరిష్కార మార్గాలు చూపటం లేదన్నారు. ఇండ్లులేని నిరుపేదలపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూవమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. మల్లమ్మ, ఎల్లమ్మ, వినోద, రాజు, మల్లేశం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు



నవతెలంగాణ- గజ్వేల్

నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. శనివారం సాయంత్రం వారు సమీక్ష తర్వాత మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వం పేద వారి కోసం 1150 డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మిస్తే 3512 అప్లికేషన్ లు వచ్చాయని , మున్సిపల్ సిబ్బంది ప్రకటించిన అర్హుల జాబితా ఫైనల్ కాదని , అర్హులైన వారు మళ్ళీ అప్లికేషన్ పెట్టుకుంటే ప్రతి అర్హునికి డబల్ బెడ్రూం కేటాయిస్తామని అన్నారు.జాబితాలో ప్రకటించిన వారికి ఆస్తులు ఉన్నట్లు పిర్యాదు వస్తే లిస్ట్ నుండి వారి పేరు ను తొలగిస్తామని , గజ్వేల్ మున్సిపల్ లో 750 మించిన లబ్దిదారులు లేరని , గజ్వేల్ లో పేదవారు లేకుండా ప్రతి ఒక్కరికీ డబల్ బెడ్రూం కేటాయిస్తామని , దీనిలో రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని వారు అన్నారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ ఫలాలను గడపగడపకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కాంగ్రెస్ బిజెపి నాయకులు ప్రగల్భాలు మాట్లాడేటప్పుడు ఉద్దర మాటలు మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలన్నారు. కాంగ్రెస్ బిజెపి నాయకులకు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు బీమా రైతు బంధు 24 గంటలు ఉచిత కరెంటు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్టు వృద్ధాప్య ఆసరా వికలాంగ పెన్షన్లు, పంటలకు గోదావరి జలాలు ఇలాంటి ఎన్నో రకాల సంక్షేమ ఫలాలను కాంగ్రెస్ బిజెపి నాయకులు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అన్ని వర్గాలను మేలు చేయడం అన్ని వర్గాలను బలోపేతం చేయడం లక్ష్యం అన్నారు. గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎస్ సి రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైస్ చైర్మన్ జకియోద్దిన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు యం.సురేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ అన్నారు. శనివారం సంగారెడ్డి పోలీసులు పీడీఎస్‌యూ జిల్లా కార్యాలయంలోకి అక్రమంగా చొరబడి సురేష్‌ను అరెస్టు చేసి టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలని, 2020 జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనే డిమాండ్లతో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చామని, అది ప్రజాస్వామిక హక్కు అని పేర్కొన్నారు. ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదువులకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతుల్లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోవడంలేదన్నారు. బడ్జెట్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులెదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపు ఇస్తే పీడీఎస్‌యూ నాయకులను అక్రమంగా ఇంట్లోకి చొరబడి అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్నారు. పోలీసుల చర్యను తీవ్రంగా ఖండించారు.

ఇంటర్నేషనల్ జనరల్ ఆఫ్ సైంటిఫిక్ రిసర్చ్ జర్నల్‌లో డాక్టర్ శ్రీనివాస్ ఆర్టికల్



నవ తెలంగాణ-సిద్దిపేట

స్థానిక మాస్టర్ మైండ్స్ జూనియర్ కళాశాలలో బాటని అధ్యాపకునిగా పని చేస్తున్న డాక్టర్ శ్రీనివాస్ రాసిన ఆర్టికల్ 'రివ్యూ ఆన్ జ్ఞానోదర్మలూసిడమ్ - కింగ్ ఆఫ్ హెర్బ్: కల్టివేషన్ మెథడ్స్ అండ్ ఇట్స్ థెరపెటిక్ అప్లికేషన్స్'ను ఇంటర్నేషనల్ జనరల్ ఆఫ్ సైంటిఫిక్ రిసర్చ్ జర్నల్ లో ప్రచురితమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానోదర్మలూసిడమ్ అనేది ఒక ఫంగస్ (ముష్రుమ్), దీనిని కింగ్ ఆఫ్ హెర్బ్స్ అంటారని తెలిపారు. ఈ ఫంగస్‌ను రెండు వేల సంవత్సరాల క్రితము నుండి ఏషియా దేశాలల్లో దీర్ఘాయువు కోసం ఉపయోగిస్తున్నారని, దీనిలో 400పైగా బయోఆక్టివ్ కాంపోనెంట్స్ పాలీశాకరైడ్స్, ట్రైటరిపినాయిడ్స్, న్యూక్లియోటైడ్స్, స్టిరాల్స్, ఫాటియాసిడ్స్, ప్రోటీన్స్, ట్రేస్ ఎలిమెంట్స్ ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, డైరెక్టర్లు మల్లారెడ్డి, జయ కిరణ్ కుమార్ రెడ్డి మరియు అధ్యాపక బృందం ఆయనను అభినందించారు.

ఎమ్మెల్యే జీఎంఆర్ కృషితో మిషన్ భగీరథ పనులు



నవతెలంగాణ-జిన్నారం

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కృషితో మిషన్ భగీరథ పనులు పెద్దమ్మ గూడెంలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నేత, జిన్నారం 2 ఎంపీటీసీ వెంకటేశంగౌడ్ అన్నారు. జిన్నారం మండల పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామంలో శనివారం మిషన్ భగీరథ పనులు పంచాయతీ పాలకవర్గం ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి నిర్విరామంగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు ఏర్పుల లింగం, గోకర్ శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మేందర్ గౌడ్, తోట నర్సింగరావు, యాదయ్య, సర్వేషా, బిక్షపతి, అశోక్ పాల్గొన్నారు.

తెలంగాణ బాలసాహిత్య సమ్మేళనానికి బాలసాహితీ వేత్తకు ఆహ్వానం



నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు సమావేశ మందిరంలో ఈ నెల 5న నిర్వహించే మొట్టమొదటి తెలంగాణ బాలసాహిత్య సమ్మేళనానికి తమకు ఆహ్వానం అందినట్లు చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కవి, రచయిత, బాలసాహితీవేత్త గుళ్లపల్లి తిరుమల కాంతి కృష్ణ శనివారం తెలిపారు. 'పాఠశాలలు - లలితకళా వేదికలు' అనే అంశంపై నిర్వహించే చర్చాగోష్టిలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయనున్నట్లు తెలిపారు.

కంటి వెలుగు పేదలకు వరం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా చైర్మన్ రఘురాం



నవ తెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరంలాంటిదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ టి. రఘురాం అన్నారు. శనివారం జిల్లా కోర్ట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. సర్వేంద్రియానం నయనం ప్రధానమని, సున్నితమైన భాగాలను ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం చక్కటి కార్యక్రమం అని అన్నారు. అన్ని భాగాల కంటే కంటి భాగం ప్రధానమైనదని, చిన్న నిర్లక్ష్యం చేయడం వల్ల కంటిచూపు పోయే ప్రమాదం ఉంటుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదరికంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎంతోమందికి కంటి వెలుగు కార్యక్రమం వారి కళ్ళల్లో వెలుగులు నింపుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు సెషన్స్ జడ్జి భవాని, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి సల్మా ఫాతిమా, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, సత్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్, డాక్టర్ శ్రీకాంత్, డెమో నవీన్ రాజ్, సీనియర్ న్యాయవాదులు హరిచంద్ర, సాయిబాబా, కంటి వెలుగు క్యాంప్ ఇంచార్జ్ జాకీర్ హుస్సేన్, కొండయ్య పాల్గొన్నారు.


దుర్గమ్మ గుడికి విరాళం అందజేత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయానికి ఎంపీటీసీ బెదురు తిరుపతి రూ.21,116 విరాళాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్, ఆలయ కమిటీ సభ్యులు ఎంపీటీసీ బెదురు తిరుపతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాతూరి వెంకట్ రాంరెడ్డి, సంద యాదగిరి, సంద బాల్ లింగం, గొర్ల ప్రభాకర్, గుడికందుల శ్రీనివాస్, తిప్పని రాజేశ్వర్, సిల్వేరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
ఆదివారం 5 ఫిబ్రవరి 2023



చిన్న పిల్లలకు ఉచితంగా వైద్య పరీక్షలు



నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ గ్రామ పంచాయతీ ప్రాంగణంలో టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ నారాయణఖేడ్ సురేష్ కుమార్ శెట్కర్ సౌజన్యంతో శివచంద్రా శెట్కర్ మోమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ గిరిజ శెట్కార్ చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ గిరిజ శెట్కార్‌కు, సాగర్ శెట్కార్‌కు కాంగ్రెస్ మండల అధ్యక్షులు బూర్గుల పోచయ్య ధన్యవాదాలు తెలిపారు. వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఫేమ్ పటేల్, మాజీ మెంబర్ నారాయణ, సంజీవ్ రెడ్డి, గోపాల్, దేవిదాస్, సాయిలు, ఆనంద్, శివ, ఎండీ చంద్, శాబిర్, బాలయ్య, శంకర్‌గౌడ్, మశ్చేందర్, బేగరి ఆనందం, కారంగుల మాణిక్యం, బేగరి జైలు, సాయిబాబా తదితరులు, పాల్గొన్నారు.

దివ్యాంగులపై చిన్నచూపు



నవతెలంగాణ-చేర్యాల

కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వికలాంగులను విస్మరించి, చిన్నచూపు చూచిందని తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సుతారి రమేశ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం రమేష్ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగజన్ అనే పేరు పెట్టడం మినహా వికలాంగులను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తంచేశారు.గత ఏడాదితో పోలిస్తే ఈ సారి బడ్జెట్‌లో వికలాంగులకు కేటాయింపులు ఒక శాతం మాత్రమే పెరిగిందన్నారు. ఉచిత సార్వత్రిక ఆరోగ్య సదుపాయాలు కల్పించాలన్న డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు.గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా జాతీయ వికలాంగుల పెన్షన్‌కు రూ.290 కోట్లే కేటాయించారని గత పదేళ్లుగా నెలకు రూ.300గా ఇస్తున్న పెన్షన్ పెంచాలన్న డిమాండ్‌ను కేంద్రం పట్టించుకోవడం లేదని, ప్రభుత్వ రంగంలో ఉద్యోగావకాశాలు తగ్గిపోతున్నా ఉపాధి సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రయివేటు రంగంలో వికలాంగులకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆందోళన వ్యక్తం చేశారు.

శ్రీనిధి రుణాలపై అవగాహన



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామంలోనీ సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు శ్రీనిధి రుణాలపై మహిళా సంఘాలకు సౌర విద్యుత్ యూనిట్లపై ఫుడ్ ప్రాసెసింగ్, పర్యావరణ పరిరక్షణపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పట్నం మాణిక్యం డిసిసిబి వైస్ చైర్మన్, రవీందర్ ఎంపీడీవో, వెంకట్ ఐకెపి మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృషితో ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్యం



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రంలో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సహకారంతో ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారని ఖేడ్ మున్సిపల్ చైర్మన్ రూబీన నజీబ్ , వైస్ చైర్మన్ అహీర్ పరుశరామ్ శనివారం పేర్కొన్నారు. పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నారని, పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని పార్కొన్నారు.

రైతు సంఘం డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రైతు సంఘం జిల్లా నూతన సంవత్సర డైరీని సంగారెడ్డి వ్యవసాయ శాఖ మనోహర ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏవో ప్రసాద్ సంగారెడ్డి ఏవో కొండాపూర్ గణేష్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.నర్సింహారెడ్డి అధ్యక్షులు కే. రాజయ్య ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి, జిల్లా కమిటీ మైపాల్ రెడ్డి, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దగోపులారంలో మెడికల్ క్యాంపు



నవతెలంగాణ-మునిపల్లి

పెద్దగోపులారంలో సర్పంచ్ కీర్తి కుమారి ఆధ్వర్యంలో శనివారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ శివ రోగులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భాగన్న, ఉప సర్పంచ్ శివరాజ్,వర్డ్ మెంబర్లు గ్రామస్థులు పాల్గొన్నారు.

పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుదాం



నవతెలంగాణ -నారాయణఖేడ్

అంగన్‌వాడీ పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుదామని డిడబ్ల్యూవో పద్మావతి అన్నారు. శనివారం సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో 'టీచర్ మేళా' నిర్వహించారు. నారాయణఖేడ్ ప్రాజెక్టులోని ఇరకపల్లి, కరసగుత్తి, నాగలగిద్ద, బోరంచ, మనూర్, నారాయణఖేడ్, వాసర్, సిర్గాపూర్ సెక్టర్ టీచర్లు, అజీమ్ ప్రేమ్, ఎం.శ్రీనివాస్‌రావు, సీడీపీవో సుజాత, అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ ప్రజల గుండె చప్పుడు: దర్గా చిన్న పైల్వాన్



నవతెలంగాణ-నారాయణఖేడ్

నవతెలంగాణ దినపత్రిక ప్రజల గుండె చప్పుడని దర్గా చిన్న పైల్వాన్ అన్నారు. హైదరాబాద్‌లోని దర్గా చిన్న పైల్వాన్ నివాసంలో శనివారం నవతెలంగాణ దినపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవతెలంగాణ పత్రిక నిరంతరం ప్రజలు, కార్మికులు, కర్షకులు, వివిధ వర్గాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో స్ట్రీట్ చిల్డ్రన్ ఫౌండేషన్ అధ్యక్షులు రాజేష్, పోతుల బొగుడ మోహన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట మున్సిపల్ చైర్మన్‌కు..

అవిశ్వాస గండం





- చాముండేశ్వరి దేవాలయం వద్ద కౌన్సిలర్లు ప్రమాణం
- అవిశ్వాస తీర్మానం కాపీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేత
- చైర్మన్, వైస్ చైర్మన్‌ను పదవి నుంచి దించడమే లక్ష్యమంటున్న కౌన్సిలర్లు

నవతెలంగాణ జోగిపేట

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్‌పై సభ్యుల అవిశ్వాస తీర్మానాల ప్రక్రియ అందోల్-జోగిపేట మున్సిపల్‌కు పాకింది. చైర్మన్, వైస్ చైర్మన్లపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు అధికార పార్టీ టీఆర్ఎస్ కౌన్సిలర్లు పావులు కదుపుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా చైర్మన్ వ్యవహార శైలిపై కౌన్సిలర్లు అసంతృప్తిని వ్యక్తం చేసిన సంగతి పాఠకులకు విదితమే. సర్వసభ్య సమావేశాలను కూడా బైకాట్ చేసిన సందర్భాలున్నాయి. స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ వారి మధ్య సయోధ్య కుదిరించేందుకు పలుమార్లు ప్రయత్నించి సక్సెస్ అయ్యారు. ఈసారి మాత్రం అవిశ్వాసం పెట్టాల్సిందేనని చిట్కుల్‌లోని చాముండేశ్వరి దేవాలయం వద్ద మున్సిపల్ అధికార పార్టీ కౌన్సిలర్లు 10 మంది, ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన ఇండిపెండెంట్ కౌన్సిలర్ ఒకరు ప్రమాణం చేశారు. మున్సిపల్‌లో మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఇందులో 13 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు, ఇండిపెండెంట్ ఒకరు, 6 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు ఉన్నారు.



బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలవడంతో ఆ పార్టీకి మున్సిపల్ కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్ గా గూడెం మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ లు పదవి చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టాలని భావిస్తున్నారు. మున్సిపల్ అధికార బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు భారతి, భవాని, మాధవి, సుమిత్ర, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి ప్రవీణ, జాకియ సుల్తానా, దుర్గేష్, చందర్, బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఇండిపెండెంట్ కౌన్సిలర్ నాగరాజు ఇందులో భాగంగానే అవిశ్వాస తీర్మానం కోసం చర్చ జరిగినట్టు తెలిసింది. ఎలాగైనా వారిని దింపేందుకు పావులు కదుపుతున్నట్టు సమాచారం. శనివారం ఉదయం చాముండేశ్వరి దేవాలయం వద్ద చర్చలు జరిపినట్లు తెలిసింది. తమలో ఎవరికైనా చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు వస్తే ఓట్లు వేయాలని తీర్మానించుకున్నట్లు తెలిసింది. ఇటీవల కాలంలో చైర్మన్ పై బహిరంగానే విమర్శనాస్త్రాలు సంధించుకొని చివరికి అవిశ్వాసం వరకు వెళ్లారు.

అవిశ్వాస తీర్మానంలో ఎలాగైనా నెగ్గాలని బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, చైర్మన్ సీటును ఎలాగైనా మార్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార పార్టీ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. ఏది ఎలాగైనా జోగిపేట మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం చర్చ జోరుగా సాగుతుంది. ప్రస్తుతం అధికార పార్టీ కౌన్సిలర్లలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకోవడానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు కౌన్సిలర్ల మద్దతు కూడా కోరినట్లు తెలిసింది. వారు కూడా సానుకూలంగా స్పందించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఎలాగైనా కొత్త పాలకవర్గం కొలువు తీరుతుందో లేదో వేచి చూడాల్సిందే. ప్రస్తుత చైర్మన్ మల్లయ్య స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తో చర్చించి ఈ వివాదాన్ని సద్దుమణిగేలా చేసుకుంటారో లేదో అన్న ఆసక్తి నెలకొంది.



చైర్మన్ ఒంటెత్తు పోకడల వల్లే: కౌన్సిలర్లు

మున్సిపల్ చైర్మన్ మల్లయ్య ఒంటెత్తు పోకడల వల్లే అవిశ్వాస తీర్మానానికి సిద్ధమయ్యామని అందోల్ జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు దుర్గేష్, భవాని నాగరత్నం గౌడ్‌తో పాటు పలువురు ఆరోపించారు. శనివారం జాయింట్ కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం సమర్పించిన అనంతరం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. కౌన్సిలర్లనుగాని, పట్టణంలో అభివృద్ధి గాని పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కౌన్సిలర్లకు కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చైర్మన్ వ్యవహార శైలిపై పార్టీ పెద్దలకు, ఉన్నత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. పరిపాలన ఇష్టారాజ్యంగా చేసేవారని, వార్డుల అభివృద్ధికి సహకరించలేదన్నారు. తాము బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కు వ్యతిరేకం కాదని వారు స్పష్టం చేశారు. కేవలం చైర్మన్ వైస్ చైర్మన్ లను మార్చేందుకే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని వారు స్పష్టం చేశారు.

అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటును అడ్డుకుంటే సహించేది లేదు

డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్

నవతెలంగాణ-రాయపోల్





భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి అడ్డువస్తే ఊరుకునే ప్రసక్తి లేదని, అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు కోసం ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య డిమాండ్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సర్పంచ్, పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. నిర్మిస్తున్న గద్దెను తొలగిస్తే దళిత బహుజన, ప్రజా సంఘాలు గ్రామాన్ని సందర్శించి అదే స్థానంలో పునర్నిర్మాణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవడానికి వచ్చిన అభ్యంతరాలు ఏమిటో స్థానిక సర్పంచ్, పోలీసులు తెలియజేయాలన్నారు. బేగంపేట గ్రామంలో ఆ రోడ్డు పక్కనే వివేకానంద విగ్రహం ఏర్పాటు చేశారని, ఆ విగ్రహానికి ఎవరి అనుమతి తీసుకున్నారో చెప్పాలన్నారు. అంబేద్కర్ ఒక కులానికి, ఒక మతానికి, ఒక వర్గానికి ఉద్యమించలేదని, దేశంలో నివసించే ప్రతి మనిషికి ప్రతి జీవరాశికి స్వేచ్ఛ సమానత్వం కోసం తన జీవితాంతం పోరాటం చేసి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించారని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే సర్పంచులు, ఎంపీటీసీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రులు అయ్యారని తెలిపారు. రాజ్యాంగం రాయకుండా ఉంటే మీరందరూ పదవులు అనుభవించే వారుకాదన్నారు. పోలీసులు సర్పంచ్ ఫిర్యాదు మేరకు దళితులను బెదిరించి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు నిర్మాణం చేస్తున్న గద్దెను తొలగించడం సమంజసం కాదన్నారు. ప్రజల రక్షణ కోసం శాంతిభద్రతలు కాపాడడం కోసం పనిచేయాల్సిన పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాయడం సరైనది కాదన్నారు. జిల్లా కమిషనర్, కలెక్టర్, ఎమ్మెల్యే ఎంపీలు గ్రామాన్ని సందర్శించి ఈ నెల చివరన 28వ తేదీన పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి గ్రామంలో శాంతిభద్రతలు నెలకొల్పే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బండారు దేవేందర్, ఉప సర్పంచ్ లా ఫోరం మండల అధ్యక్షులు తూర్పు లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి రామచంద్రం, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాకేష్ నాస్తిక్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి, ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేదాంత్ మౌర్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల స్వామి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్, తెలంగాణ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజయ్య, ఎమ్మార్పీఎస్ కన్వీనర్ కృష్ణ, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు జింక సంజీవ్, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ సంజీవ్, దళిత బహుజన నాయకులు గజ్వేల్ రామచంద్రం, బీఎస్పీ మండల కన్వీనర్ సుక్కం స్వామి, అందే ప్రవీణ్, గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు మంకిడి స్వామి,ఎస్ఎస్ఎఫ్ నాయకులు రాజు, వెంకటేష్, లోకేష్, శ్రీను, అచ్యుత్, వివిధ గ్రామాల దళిత సంఘాల నాయకులు మధుసూదన్, శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట వృద్ధుడి ఆత్మహత్యా ప్రయత్నం



నవతెలంగాణ-మిరు దొడ్డి

నివసిస్తున్న ఇంటి స్థలం ముందు ప్రభుత్వ భూమిలోని రేకుల డబ్బాను తొలిగించడం పట్ల మనస్థాపానికి గురై ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తిప్పనబోయిన బాలరాజు గత 20 సంవత్సరాలుగా గ్రామంలో నివసిస్తున్నాడు. అక్బర్ పేట గ్రామంలోని లావని పట్టా 121/27 సర్వే నంబర్లు అతనికి 27 గుంటల భూమి రికార్డులో ఉంది. అతనికి ఉన్న 20 గుంటల్లో 15 గుంటల భూమిని గెస్ట్ హౌస్ నిర్మాణానికి తీసుకున్నారు. జీవన ఉపాధి కోసం ఇల్లు ముందు రేకుల డబ్బాను ఏర్పాటు చేసుకున్నాడు. రెవిన్యూ అధికారులు రేకుల డబ్బాకు నోటీసులు ఇవ్వడంతో పాటు 20 సంవత్సరాలుగా నివసిస్తున్న ఇల్లును తొలగిస్తామని నోటీసులు ఇవ్వడం పట్ల మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోబోయారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డైరీని ఆవిష్కరించిన డీఈఓ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డైరీని శనివారం జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేష్, జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి ఫలితాలలో జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలన్నారు. షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా అధ్యక్షులు చవాన్ సుభాన్ సింగ్, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం దుర్గయ్య, హత్నూర మండల ప్రధాన కార్యదర్శి జైపాల్, పాటాన్చెరు మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, రాంచంద్రపురం మండల అధ్యక్షులు తావుర్య నాయక్, ప్రధానోపాధ్యాయులు పండరినాయక్, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-తొగుట

మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గా నూతనంగా నియమించబడ్డ తొగుట మండల కేంద్రానికి చెందిన అరుణ్ కుమార్‌కు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి శాలువాతో శనివారం సన్మానించారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి వివిధ సందర్భాల్లో అవకాశం కల్పిస్తామ ని హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికునిల పని చేయాలని సూచించారు. మండల యూత్ ఉపాధ్యక్షులుగా పాసికంటి వికాస్ లింగంపేట, చింత బైరారెడ్డి గుడికందుల, బెజ్జనమైన కనకరాజు వెంకట్రావుపేట, ప్రధాన కార్యదర్శులుగా రాజశేఖర్ ఘనపూర్, బక్కోళ్ల సంతోష్ రెడ్డి తొగుట, బట్టికాడి సురేష్ గౌడ్ జప్తి లింగారెడ్డి పల్లి, కోశాధికారులుగా చిలువేరి నరేష్ లింగాపూర్,లాచ్చోళ్ల నాగరాజు రాంపూర్, సంయుక్త కార్యదర్శులుగా జిట్టమైన ఆంజనేయులు తుక్కాపూర్, బుర్ర ఎల్లాగౌడ్ ఏల్లారెడ్డిపేట, కార్య వర్గ సభ్యులుగా ఎరుకల కుమార్ లింగాపూర్, నర్మెట ఆంజనేయులు చందాపూర్, పిట్ల శ్రీకాంత్ గౌడ్ ఎల్ బంజేరుపల్లి, పడాల మహేష్ చందా పూర్, కనికి ప్రవీణ్ ఎల్లారెడ్డి పేట, తుమ్మల సురేష్ చిన్న ముత్యంపేట, మెట్టు వెంకటేష్ పెద్ద మసాన్ పల్లి గ్రామాలకు చెందిన కమిటీలను ప్రకటించారు.

వీరభద్ర మొబైల్ షాప్‌లో ఫోన్స్ దొంగలించిన నలుగురి రిమాండ్



నవతెలంగాణ సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని సిమ్లా బేకరీ పక్కనగల వీరభద్ర మొబైల్ షాప్ షటర్ లేపి ఫోన్లు దొంగిలిం చిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిస్తున్నట్లు సంగారెడ్డి డి.ఎస్.పి రవీంద్రారెడ్డి తెలిపారు. శ నివారం పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఫోన్లు దొంగిలించిన వ్యక్తులను ప్రవేశపెట్టారు. దొంగలించిన ఫోన్లను ప్రదర్శించారు. డి.ఎస్.పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు బీహార్ రాష్ట్రానికి చెందిన వారని సుభాన్, ముర్శిద్ అలం, ముష్రాఫ్ ఖాన్, ఫర్హాన్, రషీద్ పరారీలో ఉన్నారని తెలిపారు. వీరంతా ఫాస మొఫుడ్ సెంటర్స్ లో పనిచేస్తూ, రాత్రి పూట దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వీరభద్ర మొబైల్ షాప్‌లో 31 మొబైల్స్ దొంగలించగా 22 రికవరీ అయ్యాయని తెలిపారు. జనవరి 23న దొంగతనం చేయడం కోసం పగటిపూట వివిధ చోట్ల తిరుగుతూ కొత్త బస్టాండ్ ముందుగా మొబైల్ షాప్ దొంగతనం చేయాలని నిర్ణయించుకుని అదే రోజు రాత్రి మొబైల్ షాప్ వద్దకు వెళ్లగా అక్కడ దొంగతనం చేయడానికి వీలు లేకపోవడంతో అదే రోజు రాత్రి ప్రభుత్వ దావఖన ముందు ఉన్న రజక్ అండ్ సన్స్ కిరాణా షాపులో కౌంటర్ నుండి రూ.2 వేల సబ్బులు తీసుకొని అందరూ సమానంగా పంచుకున్నారని తెలిపారు. 24న దొంగతనం చేయడానికి అందరూ కలిసి రాజీవ్ పార్కు వద్ద గుమ్మిగూడి మాట్లాడుకుని ముందుగా మొబైల్ షాప్ వద్దకు ముషరీఫ్ గమనించడానికి వెళ్లిన వ్యక్తి వారికి ఫోన్ చేసి మొబైల్ షాప్ వద్దకు రమ్మని ఐదుగురం కలిసి అట్టి షాప్ షెటర్ను బయటకు లాగగా అట్టి షేటర్ కొద్దిగా ఓపెన్ అవ్వగానే రషీద్ షాపులోకి వెళ్లి మొత్తం 31 మొబైల్స్ లను బ్యాగ్ లో వేసుకొని అక్కడినుండి రాజీవ్ పార్కు వద్దకు వెళ్లి అక్కడ నుండి మెయిన్ రోడ్డుకు వచ్చి ఒక ఆటో మాట్లాడుకుని వాళ్ళందరూ కలిసి ముచ్చర్ల గ్రామం హత్నూర మండలకు వెళ్లి, దొంగలించిన 31 మొబైల్ ను ఒకరు ఆరు మొబైలు తీసుకోగా రషీదు మాత్రం షాపులోకి వెళ్లి తీసుకొని వచ్చినందుకు ఒక మొబైల్ ఎక్కువగా తీసుకున్నాడు. రషీద్ మరి కొన్ని రోజుల్లో వారి సొంత ఊరికి పోతున్నందునవారికి వచ్చిన వాటా నుండి ముషారఫ్, ఫర్హాన్ ఒక్కొక్క మొబైల్ లను ముర్శిద్ రెండు మొబైల్ ఇచ్చి వాళ్ళ ఇంటి వద్ద ఇవ్వమని తెలిపారు. ఫిబ్రవరి 3న మరో దొంగత నం చేయాలనుకొని రషీద్ సొంత ఊరికి పోయినందున స నలుగురు కలిసి ము షారీఫ్ ఉండే రూమ్ మల్లేపల్లి గ్రామం కొండాపూర్ మండల వద్ద కలిసి సంగారెెడ్డిలో మధ్యాహ్నం ఏదైనా షాపులో దొంగతనం చేయాలని కరుణ స్కూల్ వద్ద ఉండగా నాలుగు తారీఖు నాడు రెండు గంటలకు సమయం పెట్రోలింగ్ చేస్తుం డగా పట్టుపడ్డారని తెలిపారు. వారిని విచారించగా ఎక్కడెక్కడ దొంగతనాలు చేశారో వారు తెలిపారు. వీరిని చాకచక్యంగా పట్టుకోవడంలో పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి, కానిస్టేబుల్స్ అన్వర్ పాషా, శంకర్, శివాజీ, మల్లారెడ్డి, ఐటి కోర్ట్ శివ, దావూద్, సురేష్, సాయిలు లకు అభినందనలు తెలియజేశారు. వారికి రివార్డులు అందించారు.

భవనం పైనుంచి పడి బాలికకు గాయాలు

నవతెలంగాణ-కల్హేర్

గిరిజన గురుకుల బాలికల కళాశాలలో మూడు అంతస్తులు ఉన్న మూత్రశాలలో మరుగుదొడ్లు కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి ప్రమాదవశత్తు బాలిక కాలు జారిపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన చెరుగాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. కోహీర్ మండలం పీచెర్యాగడి తండాకు చెందిన లక్ష్మి మండల కేంద్రమైన సిర్గాపూర్ గిరిజన గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ బీపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. శుక్రవారం సాయంత్రం తరగతులు ముగించుకొని కాలకృత్యాలు తీర్చుకునేందుకు మూడో అంతస్తులు ఉన్న మరుగుదొడ్లు మూత్రశాలలకు వెళ్లింది. కాల కృత్యాలు తీర్చుకొని తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదవశత్తు కాలు జారి మూడో అంతస్తు నుంచి కిందపడిపోయింది. వెంటనే ఆమెను నారాయణఖేడ్ క్రాంతి ఆసుపత్రి ప్రథమ చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమించడంతో సంగారెడ్డిలోని సన్‌రైజ్ హాస్పిటల్‌కు తరలించారు. శనివారం తెల్లవారుజామున గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

నేడు రేపు సయ్యద్ అబ్దుల్ అజీజ్ ఖాద్రి ఉర్సు



నవతెలంగాణ-జహీరాబాద్

ఈ నెల 5, 6వ తేదీల్లో జహీరాబాద్ పట్టణంలోని సయ్యద్ అబ్దుల్ అజీజ్ దర్గా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 5న ఇషా ప్రార్థనల అనంతరం ఫైజాన్ గౌస్-ఉల్-అజం అధ్యక్షతన మౌలా కైనాత్ జన్మదినోత్సవం నిర్వహిస్తారు. సయ్యద్ అఫ్సర్ పాషా ఖాద్రీ, ఇతర స్థానిక పండితుల ప్రసంగాలు ఉంటాయి. ఖురైష్ ప్రజల తరపున సందల్ దర్గా షరీఫ్ చేరుకుంటారు. తర్వాత ముస్లింల శ్రావణ పఠనం ఉంటుంది. 6న ఉర్స్ షరీఫ్ చివరి రోజైన ఇషా ప్రార్థనల అనంతరం శాండల్ షరీఫ్‌ను బరా బడా బజార్, చల్లా మెహబూబ్ శోభానీలోని దర్గా షరీఫ్‌కు చేరుకునే వతన్ బాగ్ వాసులు బయటకు తీసుకెళ్తారు. సుభాష్ గంజ్ మెయిన్ రోడ్, ఫజ్ర్ నమాజు అనంతరం ఖురాన్ పఠనం నిర్వహిస్తారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని సయ్యద్ షా మొహిబ్-ఉద్-దిన్ ఖాద్రీ బాబా సాహెబ్, సయ్యద్ రిజ్వాన్ ఖాద్రీ కోరారు.

అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సాయిబాబాగౌడ్



నవతెలంగాణ-కల్హేర్

అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రెండోసారి దబ్బేటి సాయిబాబాగౌడు నియమిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు పెరం శివనాగేశ్వరరావ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. కల్హేర్ మండలంలోని రాపర్తి గ్రామానికి చెందిన సాయిబాబాగౌడ్ కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. తన మీద నమ్మకంతో రాష్ట్ర నాయకత్వం రెండోసారి రాష్ట్ర స్థాయి పదవిని అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ మండల కొండాపూర్ తండా గ్రామానికి చెందిన టీచర్ దేవీసింగ్ కుతురు పెళ్లి వేడుకలో మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమం ఖేడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో ఫ్లెక్సీలు చించడం దురదృష్టకరం

నవతెలంగాణ-నంగునూరు

వైయస్ఆర్ టీపీ అధినేత్రి వైయస్ షర్మిల పాదయాత్రకి కొన్ని దుష్టశక్తులు అవరోధాలు సృష్టించడంతో నిలిచిపోయిన యాత్ర ఈ నెల 2వ తేదీన తిరిగి ప్రారంభమైన యాత్రలో దారి పొడవునా కట్టిన ఫ్లెక్సీలు చించడం దురదృష్టకరమని వైయస్సార్ టీపీ మండల కన్వీనర్ ఎం.డి. ఇమ్రాన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పాదయాత్రకు లభిస్తున్న ఆధారణను చూసి జీర్ణచుకోలేక పోతున్న అధికార పార్టీ నాయకులకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియ జేశారు. ఆకాశం మీద ఉమ్మేస్తే ఎలా ఉంటుందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలని పాదయాత్రకు అడ్డుకునే నాయకులకు సూచించారు. లేనియెడల వైయస్ఆర్ అభిమానుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడారి సత్తిరెడ్డి, బడే అశోక్, వి. రాజిరెడ్డి, నవీన్, బడుగు సదానందం తదితరులు పాల్గొన్నారు.


జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్



నవతెలంగాణ-నంగునూరు

జాతీయస్థాయి 5కే రన్‌లో సిద్దిపేట జిల్లా పాలమాకులకు చెందిన ఉపాధ్యాయుడు శిలానగరం సంపత్ అద్భుత ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించాడు. గ్రామానికి చెందిన సంపత్ కొహెడ మండలం చెంచెల్ చెరువుపల్లి పాఠశాలలో తెలుగు పండిట్‌గా పని చేస్తున్నాడు. చిన్నప్పటి నుంచి స్పోర్ట్లో ప్రతిభ కనబరుస్తున్న సంపత్ 5కే రన్ పోటీలో పాల్గొంటూ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గత సంవత్సరం నవంబర్ 27న గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో గోల్డ్ మెడల్ సాధించడంతో తెలంగాణ నుంచి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనేపధ్యంలో ఈనెల 2 నుంచి 4 వరకు ఐదవ ఆలిండియా మాస్టర్స్ గేమ్స్ అథ్లెటిక్స్ 2023 చాంపియన్షిప్ పోటీలు హైద్రాబాద్ లోని గచ్చిబౌలిలో నిర్వహించారు. అండర్ 40 విభాగంలో పాల్గొన్న సంపత్ మంచి ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాదించాడు.


మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-కల్హేర్

మతిస్థిమితం లేని వ్యక్తి ఇంటి నుండి బయటకు వెళ్లి గత వారం రోజులుగా కనబడకుండా పోయిన సంఘటన కల్హేర్ మండలంలోని మాసన్ పల్లి గ్రామంలో జరిగిందని కల్హేర్ ఎస్సై ప్రశాంత్ తెలిపారు. మాసన్‌పల్లి గ్రామానికి చెందిన ఎండి రఫిక్(60) అనారోగ్యంతో మతిస్థిమితం ఏర్పడిందన్నారు. గతంలో రెండుసార్లు అదృశ్యమై తిరిగి ఇంటికి వచ్చాడన్నారు. కొద్ది రోజులుగా ఇంట్లోనే ఉంటున్నాడన్నారు. జనవరి 27న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు బంధువులు, తెలిసినవారి వద్ద వెతికినా ఫలితం లేకుండాపోయిందన్నారు. అతని భార్య తమాజ బేగం శనివారం ఫిర్యాదు చేయడంలో కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఎవరికైనా తెలిస్తే కల్హేర్ పోలీసులకు 8712656761లో సమాచారం అందించాలని కోరారు.


హైమాక్స్ లైట్ల ఏర్పాటు



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పిల్లోడి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తన సొంత నిధులతో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు మండల బారాస ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయనను కలిసిన గ్రామస్తులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెరాస యువత నాయకులు ఆనంద్ రావు పిల్లోడి గ్రామస్తులు సతీష్, సంతోష్ సుదర్శన్ నర్సింలు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
మెదక్
ఆదివారం 05 ఫిబ్రవరి 2023



విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

నోడల్ అధికారి సత్య నారాయణ



నవతెలంగాణ-మెదక్ టౌన్ : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తల్లిదండ్రులకు, కళాశాల కు మంచి పేరు తేవాలని నోడల్ అధికారి సత్య నారాయణ సూచించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నోడల్ అధికారి సత్యనారాయణ శనివారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కళాశాల సిబ్బంది కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ దిశగా విద్యాబోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహాలక్ష్మీదేవి, కళాశాల అధ్యాపకులు అశోక్, శ్రీశైలం, వెంకటయ్య, సుమన, మంజుల రాణి, అజీం, నహేదబేగం, సురేష్ బాబు, గీత, మీర్అబేద్ అలీ, నాగజ్యోతి, మసానవలి, కైకాషానూ ఫిరదౌసి పాల్గొన్నారు.



చికెన్ ధరలు (కే.జి)

ఫారంరేటు	- రూ. 85
రిటైల్	- రూ. 107
విత్‌స్కిన్	- రూ. 155
స్కిన్‌లెస్	- రూ. 177

మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి

సర్పంచ్ నాగభూషణం



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల ప్రకారం హరితహారం కార్యక్రమాన్ని పగడ్బందీగా అమలు చేయడంతో పాటు మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నామని సర్పంచ్ నాగభూషణం పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలం రంగాయిపల్లిలో శనివారం గ్రామంలోని నర్సరీని సర్పంచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కల ఏర్పాటులో సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామంలో పది వేల మొక్కలను నర్సరీలో పెంచుతున్నట్టు తెలిపారు. హరిత హారం కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి వీదిలో, రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున మొక్కలను ఏర్పాటు చేసి గ్రామాన్ని హరిత గ్రామంగా మార్చనున్నట్టు తెలిపారు. మొక్కల పెంపకంలో ప్రజలు పూర్తి అవగాహన కలిగిఉండాలన్నారు. మొక్కలను దత్తత తీసుకుని పెంచాలని పెద్దగా అయ్యే వరకు బాధ్యత తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలోని గ్రామీణ పార్కును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చల్మెడలో డీసీసీబీ ఆధ్వర్యంలో కళా జాత



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యముతో రామాయంపేట డీసీసీబీ ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమాన్ని చేపట్టారు. డీసీసీబీ మేనేజర్ ప్రణీత్ నాయక్ మాట్లాడుతూ డీసీసీబీ నుంచి లోన్స్, యూపీఐ, హౌసింగ్ లోన్, అన్ని రకాల లోన్స్ గురించి తెలియజేశారు. ఎంపీటీసీ బాలిరెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రజలు బ్యాంకు సేవలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రములో సర్పంచ్ నరసింహ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ రాజు, వీఏఒ కవిత, ఎఫ్ఎల్‌సీ మహేష్ గ్రామప్రజలు పాల్గొన్నారు

తెలంగాణ మాల మహానాడు నూతన కమిటీ ఏర్పాటు



నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పసుల రామ్మూర్తి, జిల్లా అధ్యక్షుడు నంది సురేష్ ఆధ్వర్యంలో శనివారం మెదక్ జిల్లాలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ నూతన కమిటీలో జిల్లా ఉపాధ్యక్షుడిగా మాసాయిపేట మండలానికి చెందిన బ్యాగరి స్వామి, మహిళా అధ్యక్షురాలుగా మరియమ్మ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఆంజనేయులు, జిల్లా కార్యదర్శిగా భాస్కర్‌లను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు బ్యాగర్ స్వామి మాట్లాడుతూ అణగారిన వర్గాలను ఆదుకోవడంలో ముందుండి పోరాడతానన్నారు.

ఆలయం అభివృద్ధికి పాటుపడతా



నవతెలంగాణ-టేక్మాల్

నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ గుడి ఆలయ అభివృద్ధికి తన వంతు శాయశక్తుల కృషిచేసి అభివృద్ధి చేస్తానని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. శనివారం ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ పూజారులు, పూర్ణకుంభతో వచ్చి ఆలయంలోకి ఆహ్వానం పలికారు. ఆలయ పరిసర ప్రాంతంలో హోమశాలను సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారు ఆశీస్సులు ఉంటే ఈ ఆలయాన్ని అభివృద్ధికి తన వంతుల కృషి చేస్తానని చెప్పారు. ఆలయ ప్రాంతంలో బోరువేసి, మోటర్ బిగించిన అనంతరం స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. సర్పంచ్ శ్వేతా చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ సత్య గౌడ్, సభ్యులు సిద్ధిరాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజా గౌడ్, వెంకట్ గౌడ్, మొగులు గౌడ్, రాజా గౌడ్ సర్దార్ మోహన్ చందర్ ఇల్లు ఉన్నారు.

బాధితుడిని పరామర్శించిన బండారి గంగాధర్



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన పెద్దపులి కిష్టయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సేవ రత్న అవార్డు గ్రహీత బీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి గంగాధర్ శనివారం పెద్దపులి కిష్టయ్య నివాసానికి వెళ్లి పరామర్శిం:చారు. అన్ని విధాలుగా ఆదుకుంటానని కిష్టయ్యకు బండారి గంగాధర్ మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పెద్దపులి ఆంజనేయులు, కుమ్మరి మల్లేష్, తదితరులు ఉన్నారు.

అథ్లెటిక్స్ పోటీలో ఉపాధ్యాయుడికి కాంస్య పథకం



నవతెలంగాణ-నర్సాపూర్

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఐదవ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో నర్సాపూర్ మండల పరిధిలోని నారాయణపూర్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎల్ శ్రీనివాస్ జాదవ్ షాట్ పుట్ లో మూడవ స్థానం పొంది కాంస్య పథకం సాధించాడు. అంతేగాక ఈ అథ్లెటిక్స్ పోటీల్లో మెదక్ జిల్లాకు చెందిన పలువురు ఉపాధ్యాయులు వివిధ పోటీల్లో పథకాలను సాధించారు. ఈ సందర్భంగా ఎల్ శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

భాషోపాధ్యాయులు నిరసన



నవతెలంగాణ-సంగారెడ్డి

భాషా పండిత జేఏసీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు భాషోపాధ్యాయులు పదోన్నతుల కోసం శనివారం నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో భాగంగా డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భాషోపాధ్యాయులు మాట్లాడుతూ దశాబ్దాలుగా అన్యాయానికి గురవుతున్నామన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి తాము వెట్టి చాకిరి చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ప్రపంచ తెలుగు మహాసభల్లోఇచ్చిన మాట ప్రకారం ఈ పదోన్నతుల్లోనే భాషోపాధ్యాయులకు ప్రాధ్యానత కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భాషోపాధ్యాయులు చంద్రమోహన్, సాయిలు చారి, మల్లికార్జున్, పూర్ణ కృష్ణ, సంజీవులు, సంతోషకుమార్, ప్రకాష్, రంజిత్ నాయక్, అనిల్, దుర్గయ్య, శ్రీనివాస్, అనిత, రజనీ కుమారి, ప్రసన్న వాణీ, వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహెందర్‌రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

అర్హులైన ప్రతి పేద వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూంలను ఇవ్వాలని. ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహెందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం తూప్రాన్‌లో ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్యాంప్రకాశ్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహెందర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూంలను ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. కానీ ప్రభుత్వం వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇప్పటికి ఎక్కడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదన్నారు. అధికారులు గ్రామాలలో ప్రభుత్వ భూమిని గుర్తించి నిరుపేదలకు ఇండ్ల స్థలాలను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించడంతో పాటు ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయంపై అసెంబ్లీ సమావేశాల్లో సీఎం కేసీఆర్ స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్ల పథకానికి అవసరమైన నిధులన్ని బడ్జెట్‌లో కేటాయించాలని కోరారు. ఇల్లు లేని ప్రతి పేద వారికి సొంతింటి కలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు రమేష్, విద్యుత్ యూనియన్ నాయకులు స్వామి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



చైర్మన్ పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలి

- కండ్లు లేని కబోదిలా మాట్లాడుతున్న మురళీధర్ యాదవ్
- నీ అసమర్థత వల్లే నర్సాపూర్ అభివృద్ధిలో వెనకంజ
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, మండల శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్

నవతెలంగాణ-నర్సాపూర్

టీఆర్ఎస్ పార్టీ బి ఫామ్‌తో గెలిచిన మురళి యాదవ్ నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ పదవికి. కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి దమ్ముంటే ప్రజాక్షేత్రంలోకి వెళ్లి గెలవాలని. గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భోగ చంద్రశేఖర్‌లలు సవాల్ చేశారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. టీఆర్ఎస్ పార్టీ పుణ్యామా అని మురళీధర్ యాదవ్ భార్యకు జడ్పీ చైర్ పర్సన్ పదవి, ఆయన ఉమ్మడి టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గా పదవులను అనుభవించి ప్రస్తుతం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగుతున్నారన్నారు. అటువంటి పార్టీపై విమర్శలు చేయడం మురళీధర్ యాదవ్‌కు తగదన్నారు. సీఎం కేసీఆర్‌ను, మంత్రి హరీశ్‌రావును స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డిని విమర్శించే అర్హత మురళీధర్ యాదవ్‌కు లేదన్నారు. నర్సాపూర్‌లో అభివృద్ధి జరగడం లేదని మురళీధర్ యాదవ్ మాట్లాడడంలో అర్థం లేదన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ.40 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. అంతేగాక నర్సాపూర్ నియోజకవర్గంలోని గిరిజన తండాల అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేశారన్నారు. చెక్ డ్యాములు, బస్ డిపో నిర్మాణంతోపాటు వివిధ కుల సంఘాల భవనాలకు, ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసింది నిజం కాదా అని, నర్సాపూర్‌లో జరిగిన అభివృద్ధి మురళీధర్ యాదవ్‌కు కనబడటం లేదా అని ప్రశ్నించారు.



కండ్లు లేని కబోదిలా మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. నర్సాపూర్ అభివృద్ధిపై తాము గాంధీ విగ్రహం వద్ద అంబేద్కర్ చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమని, నీవు సిద్ధమా అని మురళీధర్ యాదవ్‌కు సవాల్ విసిరారు. వ్యక్తిగత విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని, లేకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నహిముద్దీన్, కౌన్సిలర్ రామ్ చందర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పంబల్ల బిక్షపతి, ఆంజనేయులు గౌడ్, దాహుద్, సాగర్, సత్యం గౌడ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఎల్ డిపోలో ఉపాధి అవకాశాలు కల్పించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో నిరుద్యోగుల నిరాహారదీక్ష



నవతెలంగాణ-కొల్చారం

కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామ శివారులో ఉన్న ఐఎంఎల్ డిపోలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన నిరుద్యోగులు సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష శనివారం ఉధృత స్థాయికి చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీ పని కోసం గత నాలుగు నెలలుగా దీక్ష చేపడుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ విషయమై గతంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్‌తో పాటు బేవరేజ్ అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. పై అధికారులు సానుకూలంగా ఉన్నప్పటికీ డిపో యాజమాన్యం మాత్రం మొండి వైఖరి వహించడం సరైంది కాదన్నారు. ఈ విషయమై త్వరలోనే నూతన కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. ఉద్యోగ అవకాశాలు కల్పించలేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు పుల్లబోయిన మల్లేశం, లక్ష్మీనారాయణ, సోమ నర్సింలు, మదుసుదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెల్ప్ ఏజ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

పట్టణ ప్రాంతాల్లో ఉండే దవాఖానాలకు వెళ్లలేని వారి కోసం హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా మారుమూల గ్రామాలలో ఉచిత వైద్య సేవలు, మందులను అందజేస్తున్నట్టు ఆ సంస్థ సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మహేష్ తెలిపారు. శనివారం తూప్రాన్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గత మూడేళ్ళగా హెల్పేజ్ ఇండియా సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో వైద్య సేవలు కొనసాగిస్తున్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండల పరిధిలోని మారుమూల గ్రామానికి చెందిన వృద్దులు వైద్య సేవల కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లేందుకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కాని హెల్పేజ్ ఇండియా సేవా సంస్థ ఈ ఇబ్బందులను గ్రహించి గత మూడేళ్ళగా తూప్రాన్ పరిధిలో 20 గ్రామాలలో వైద్య సేవలను కొనసాగిస్తూనే ఉందని తెలిపారు. తమ ఇబ్బందులను తెలుసుకొని హెల్పేజ్ ఇండియా వారు తమ గ్రామానికి రావడంపై గ్రామస్తులు స్పందిస్తూ..హెల్పేజ్ ఇండియా సేవలను కొనియాడారు.హెల్పేజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వారు ప్రతి వారం తూప్రాన్ మండలంలోని గ్రామాలను సందర్శిస్తూ, వృద్దులకు బీపీ, షుగర్ చెక్ చేసి దానికి సరిపడా మందులు ఇవ్వడం హర్షనీయమన్నారు. హెల్ప్ ఏజ్ సంస్థ వారు చేస్తున్న సేవలను గుర్తించి మైండ్ ట్రీ కంపెనీ వాళ్ళు ఆర్థిక సహాయం చేయడం గర్వకారణమన్నారు. ఈ కంపెనీ స్ఫూర్తితో మరికొన్ని కంపెనీలు ముందుకు రావాలని హెల్ప్ ఏజ్ ఇండియా సోషల్ ప్రొటెక్టర్ ఆఫీసర్ మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాల్, ఫార్మసిస్ట్ రమేష్, డ్రైవర్ శ్రీను, మైండ్ ట్రీ సాఫ్ట్‌వేర్ కంపెనీ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం



నవతెలంగాణ-టేక్మాల్

ఆర్టీసీలో ప్రయాణం సుఖం, సురక్షితమని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. టేక్మాల్ మండల కేంద్రం నుంచి పటాన్‌చెరు వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును శనివారం ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుదర్శన్‌లు ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహించారు. పెళ్లి కుర్తి షేర్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక మాత ఎల్లమ్మ దేవాలయాన్ని ఆయన ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించకుండా ఆర్టీసీ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించడం సురక్షితమన్నారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ గ్రామ సర్పంచ్ సుప్రజ భాస్కర్, ఎంపీపీ చింతా స్వప్న రవి, తహసిల్దార్ హర్దీప్ సింగ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల హక్కుల సాధనకై కృషి

టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్



నవతెలంగాణ-నర్సాపూర్

ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధనకై టీఎన్జీవో సంఘం నిరంతరం శ్రమిస్తుందని టీఎన్జీవోస్ యూనియన్ మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్‌లోని టీఎన్జీవో భవన్‌లో శనివారం ఆ సంఘం నర్సాపూర్ యూనిట్ అధ్యక్షులు శేషాచారి అధ్యక్షతన జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు న్యాయంగా రావలసిన కరువు భత్యం బకాయిలు, 317 జీవో ద్వారా ఇబ్బంది పడిన ఉద్యోగులకు స్థానచలనం, అర్హులైన వారికి పదోన్నతులు వచ్చే విధంగా చూడాలన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో పాటు ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల క్రమబద్ధీకరణ, మార్కెటింగ్, గ్రంథాలయ ఉద్యోగులకు 010 పద్దు కింద వేతనాల వితరణ తదితర న్యాయమైన సమస్యల శాశ్వత పరిష్కారం కోసం టీఎన్జీవో సంఘం నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. అనంతరం నర్సాపూర్ యూనిట్ కార్యవర్గం రూపొందించిన కాలమానిని జిల్లా కార్యదర్శి మినికే రాజ్ కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పజిలుద్దీన్, కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, నర్సాపూర్ యూనిట్ కార్యదర్శి రాకేష్, కోశాధికారి వెంకట్ రెడ్డి, చెన్నయ్య, ఆప్కారి ఎస్సై రాఘవేందర్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కార్యదర్శి నరసింహరెడ్డి, గాయత్రి, శోభ, ఐశ్వర్య, యాదమ్మ, హాజీ అలీ, సంగమేశ్వర్, లలితా బాయ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనులను వేగవంతం చేయాలి

హవేలీ ఘనపూర్ ఎంపీపీ నారాయణరెడ్డి



నవతెలంగాణ-హవేలీఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడికి నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా బూర్గుపల్లి గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరి మనబడి పనులను నాణ్యతతో పనులు చేపట్టాలని, అధికారులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు మదన్మోహన్, టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చిట్యాల శ్రీనివాస్, యస్ ఎంసీ చైర్మన్ యాదగిరి పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

భారీగా హాజరైన భక్తులు

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



మండల పరిధిలోని కోలపల్లి గ్రామంలో శనివారం శ్రీ నవగ్రహ శివ పంచాయతన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి గణపతి పూజ ఆవాహిత దేవత పూజలు యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రాణ ప్రతిష్ట. తదితర పూజా కార్యక్రమాలు వేద బ్రహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో వైభవంగా నిర్వహించారు. తొగుట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ నిర్మాణ దాత విగ్రాం వేణుగోపాల్ గౌడ్ , నాయకులు సుభాష్ గౌడ్, మాణిక్యం, గణేష్, మొగులయ్య, ఈశ్వర్ సింగ్ తదితరులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్మాత దాత వేణుగోపాల్ గౌడ్‌ను గ్రామస్తులు గ్రామ పెద్దలు అందరూ కలిసి శాలువాలతో సన్మానించారు. గత మూడు రోజులుగా ఈ ఉత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా కొనసాగుతుండగా మహిళలు పిల్లలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనరసింలు ఉప సర్పంచ్ మాణిక్యం. గ్రామ పెద్దలు మొగులయ్య ఈశ్వర్ సింగ్ గణేష్ రావు చంద్రకాంతరావు, ప్రభాకర్, శంకరయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపై అవగాహన



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ రెండు నెలలు చాలా కీలకమని, విద్యార్థులు బాగా కష్టపడి చదువుకోవాలని అప్పుడే మంచి ఫలితాలను పొదుతారని బీఆర్ఎస్ నాయకులు, అసోసియేట్ ప్రొఫెసర్ నాయిని ఉదయ్ రంజన్‌గౌడ్ విద్యార్థులకు సూచించారు. వచ్చే పదవ తరగతి పరీక్షలపై మండలంలోని కూచారం గ్రామంలోని కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షలు, సన్నద్ధత, మార్కులు ఎలా తెచ్చుకోవాలనే దానితో పాటు మార్కుల ప్రాముఖ్యతపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. ఏప్రిల్ నెలలో వార్షిక పరీక్షలు ఉన్నందున ఈ రెండు నెలలు విద్యార్థులు కష్టపడి, అర్థం చేసుకుని చదువుకోవాలని సూచించారు. కష్టపడి చదివితే ఉత్తీర్ణులు కావడం పెద్ద సమస్యకాదన్నారు. విద్యార్థులు ఎలాంటి వత్తిడిలకు లోను కాకుండా అన్ని పరీక్షలకు సన్నద్ధమై ఏ గ్రేడులో ఉత్తీర్ణత సాదించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని అసోసియేట్ ప్రొఫెసర్ ఉదయ్‌రంజన్‌గౌడ్ సూచించారు.

నాణ్యత లేని పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-గజ్వేల్



ఎవరైన నాణ్యత లేని పురుగు మందులు రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ డీలర్లను హెచ్చరించారు. పట్టణంలోని పురుగు మందుల దుకాణాలలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, స్థానిక వ్యవసాయ అధికారి నాగరాజుతో కలిసి శనివారం తనిఖీలు నిర్వహించారు. మందుల కొనుగోలులో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యంగా వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్టోపురన్ 3జి, కార్టప్ హైడ్రోక్లోరిడ్ 4జి, క్లోరాంత్రినిలిప్రోల్ , ఫ్లుబెండమైడ్, ఫిప్రోనిల్ వంటి పురుగు మందులు మాత్రమే రైతులు వాడాలన్నారు. వాటికి బదులుగా బయో మందుల గులికలు వాడరాదన్నారు. క్లోరిపైరిఫాస్ గుళికలు వాడటం వలన పురుగు ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున వాటి అమ్మకాలను నిలిపివేయడం జరిగిందన్నారు.

నవతెలంగాణ

4



సిద్దిపేట

ఆదివారం 05 ఫిబ్రవరి 2023

విద్యార్థులు బయటి ప్రపంచాన్ని తెలుసుకోవాలి



నవతెలంగాణ-జగదేవపూర్: విద్యార్థులు బయటి ప్రపంచాన్ని తెలుసుకోవాలని అక్షర పాఠశాల కరెస్పాండెంట్ రామస్వామి అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో గల అక్షర పాఠశాలలో శనివారం ఫుడ్ ఫీస్ట్ కార్యక్రమం విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బయట ప్రపంచాన్ని తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు. మార్కెట్లో విద్యార్థులు కొనుగోలు, అమ్మకాలు ఏ విధంగా జరుగుతాయో ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకోవాలన్నారు. విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడిందన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ద్వారా ఇంటి వద్ద తయారు చేసుకు వచ్చిన పిండి వంటకాలను, రకరకాల ఫుడ్ ఐటమ్స్‌ను రూ. 2 నుంచి రూ.5 వరకు అమ్మి మార్కెట్ విలువను తెలుసుకోగలిగారు. విద్యార్థులు తల్లిదండ్రులు చేసే కష్టానికి వచ్చే డబ్బులకు వేల కట్టగలిగారన్నారు. మార్కెట్‌లో తాము ఎలా ఎదగాలో ఈ కార్యక్రమంతో నేర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోషిజ్యోతి రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సుదర్శన్, రేణుక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

దళపతి గజ్వేల్ నుంచే



నవతెలంగాణ -గజ్వేల్

బి ఆర్ ఎస్ పార్టీ దళపతి, తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వచ్చే ఎన్నికల్లో కూడా గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచే పోటీ చేయనున్నట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తోనే గజ్వేల్ లో అడుగుపెట్టి తను సెంటిమెంటును కొనసాగిస్తున్నారు. గజ్వేల్ లో గెలిచిన అభ్యర్థి పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఉమ్మడి రాష్ట్రం నుండి గజ్వేల్ సెంటిమెంట్ గా అన్ని పార్టీలు తీసుకుంటున్నాయి. 2014లో ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసి ముఖ్యమంత్రి అయ్యారు. 2018 ఎన్నికల్లో సైతం గజ్వేల్ సెంటిమెంట్ ను గౌరవిస్తూ రెండోసారి పోటీ రెండోసారి ముఖ్యమంత్రి అయ్యారు.మూడోసారి కూడా బి ఆర్ ఎస్ పార్టీ దళపతి పార్టీ పేరు మార్పుతో మూడోసారి రంగంలో దిగనున్నారు. టిఆర్ఎస్ పార్టీని బి ఆర్ ఎస్ గా మార్పు చేయడంతో మూడోసారి సెంటిమెంటు పాటిస్తామని పార్టీలో కీలకమైన నాయకులు సైతం మీడియా ముందు ప్రకటించారు. అంతెందుకు అనాలసిస్ వింగ్ నేత మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు ఇటీవల మంత్రివర్గంలో కీలకంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తో ప్రత్యేక చర్చా వేదిక ఏర్పాటు చేయగా ఇందులో మంత్రి హరీష్ రావు వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి గజ్వేల్ నుండి పోటీ చేస్తారని కుండలు బద్దలు కొట్టారు. ఇప్పుడు ఈ వీడియో గజ్వేల్ నియోజకవర్గం కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని సోషల్ మీడియాలో నిత్యం వైరల్ అవుతుంది. అంతేకాకుండా గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన ముఖ్యమైన నాయకులు, అత్యంత సన్నితంగా సీఎంకు ఉండే నాయకులు సైతం దీని ధ్రువీకరిస్తున్నారు. జాతీయ రాజకీయాలకు దృష్టి పెట్టినప్పటికీ గజ్వేల్ నుండే కచ్చితంగా పోటీ చేస్తారని తేల్చి చెప్తున్నారు. లోకసభ ఎన్నికలు సమీపించే నాటికి రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. అప్పటి పరిస్థితులు రాజకీయ సమీకరణలు పట్టి మెదక్ పార్లమెంటుకు పోటీ చేస్తారని ,చేయవచ్చని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గం అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా దుబ్బాక నియోజకవర్గం పై ప్రభాకర్ రెడ్డి దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు సూచించడంతో ఇప్పుడు దుబ్బాకలోనే సుడిగాలి పర్యటన చేస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే స్థానాన్ని గజ్వేల్ నుంచే ఉండాలని భావిస్తున్నట్లు సమాచారం. రెండు పర్యాయాలు గెలిచి ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు గజ్వేల్ నియోజకవర్గంలో చేపట్టి న చేపట్టడంతో అన్ని రాష్ట్రాల ఉన్నంత అధికారులు, ముఖ్యమంత్రులు, రాష్ట్రాల ఐఏఎస్, ఐపీఎస్,, కేంద్ర మంత్రులు గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి చూసి వెళుతున్న క్రమంలో గజ్వేల్ ఎమ్మెల్యే స్థానం కు దేశంలోనేప్రాధాన్యత ఉందని బి ఆర్ ఎస్ పార్టీ కీలక నేతలు చెప్పుకుంటున్నారు. అంతే కాకుండా ముఖ్యమంత్రి నియోజకవర్గం లోని ఉంటామని చెప్పిన మల్లన్న సాగర్, కొండపోచమ్మ నిర్వాసితులు కోరుకున్న మాదిరిగానే గజ్వేల్ లో ఆర్ అండ్ ఆర్ కాలనీ, ములుగు మండలం తునికి బొల్లారంలో మరో ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మాణం చేపట్టారు. నిర్వాసితుల సైతం తమకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే మరోసారి గజ్వేల్ నుండి పోటీ చేయాలని భావిస్తున్నారు. కాగా గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచే కెసిఆర్ పోటీ చేస్తే, బిజెపి పార్టీ ఆదేశిస్తే గజ్వేల్ నుండి పోటీ చేస్తా అని ఎమ్మెల్యే ఈ ల రాజేందర్ మీ డి య ా ముందు ప్ర కటించా రు. పీసీసీ అధ్య క్షులుగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ కేంద్రంలో దళిత గర్జన ఏర్పాటు చేశారు. ఈ సభ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డినీ గజ్వేల్ నుండి పోటీ చేస్తే బాగుంటుందని సభలో చెప్పారు. దీనిపై రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఎన్నికల నాటికి ఏఐసీసీ నిర్ణయాలకు అనుగుణంగా పోటీ చేయాలని ఆయన అన్నారు. గజ్వేల్ లో గెలిచిన పార్టీ అధికారంకు వస్తుందని దళిత గర్జనలో నాయకులు చెప్పుకొచ్చారు. ఎవరు పోటీ చేసిన చేయకపోయినా బి ఆర్ ఎస్ పార్టీ దళపతి మాత్రం గజ్వేల్ నుంచి పోటీ చేసి జాతీయ రాజకీయాలపై ఫోకస్ పెట్టనున్నట్లు పార్టీ వర్గాల భోగట్ట.

శ్రీరాంపూర్ సర్పంచ్ కుటుంబానికి రైతు బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-ములుగు



శ్రీరాంపూర్ సర్పంచ్ గుంటి లలిత భర్త అనారోగ్యంతో గత కొన్ని రోజుల క్రితం మరణించారు. ఆ కుటుంబానికి రూ. 5 లక్షల రైతు బీమా చెక్కును వంటిమామిడి ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపీపీ లావణ్య అంజన్న గౌడ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల వెంట ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి పీఏసీఎస్ వైస్ ఛైర్మెన్ కుక్కల నరేష్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ కోడూరు భూపాల్ రెడ్డి, రైతు అధ్యక్షులు నరసింహారెడ్డి, వ్యవసాయ అధికారి ప్రగతి, ఎంపీటీసీ నవ్య శ్రీ రాజేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ స్రవంతి కనకేష్, గజ్వేల్ నియెజకవర్గం సోషల్ మీడియా ఇన్‌చార్జి కొమ్ము నవీన్ కూమార్, మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్‌లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ పత్రం అందజేత

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌ఓసితో ఎంతో మేలు చేస్తుందని గజ్వేల్ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండ మధు అన్నారు. శనివారం గజ్వేల్ మండలం సింగాటం గ్రామానికి చెందిన వి.మల్లేశంకు రూ 1.5 లక్షల ఎల్‌ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందన మల్లేశంకు వారం రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందన్నారు. ఈ విషయాన్ని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు దృష్టి కి తీసుక వెళ్లమన్నారు. మంత్రి వెంటనే స్పందించి వెంటిలేషన్ బెడ్ సమకూర్చి మెరుగైన చికిత్సను అందించాలని నిమ్స్ హస్పిటల్ వారిని ఆదేశించడం జరిగిందన్నారు. వెంటనే అడ్మిట్ చేసుకొని మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మల్లేష్‌కు శనివారం మంత్రి హరీశ్ రావు సహకారంతో ముఖ్యమంత్రి సహయనిధి నుంచి రూ 1.5 లక్షల ఎల్‌ఓసీని వారి కుమారుడు రాజుకు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు కష్ట కాలంలో అండగా ఉన్న ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ తాటికొండ మధుసూదన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు డి.స్వామి, యన్ మల్లేశం, నాయకులు యన్.కరుణాకర్, ప్రభాకర్, చంద్రశేఖర్ రెడ్డి, సాగర్ గౌడ్, బాలయ్య. సిరి, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లను ఆదుకోవాలి

- అఖిల తెలంగాణ రేషన్ డీలర్ల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు దొమ్మాటి రవీందర్

నవతెలంగాణ-సిద్దిపేట



రాష్ట్రంలో పనిచేస్తున్న రేషన్ డీలర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, రేషన్ డీలర్లకు ప్రాంతాలను బట్టి, వారు పంపిణీ చేసే నిత్యావసర సరుకుల పరిమాణాలను బట్టి, జీవన వ్యయానికి సరిపోయే కమిషన్ ను ఇవ్వాలని అఖిల తెలంగాణ రేషన్ డీలర్ల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు దొమ్మాటి రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్‌ను హైదరాబాద్‌లో కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల మాదిరిగా వేతనం ఇవ్వాలని, లేనియెడల ఏప్రిల్ నుంచి రేషన్ దుకాణాలను బంద్ చేసి, నిరవధిక నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల తెలంగాణ రేషన్ డీలర్ల సమైక్య ప్రధాన కార్యదర్శి బొడ్డు ప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షులు దేశెట్టి తిరుపతి, సిద్దిపేట జిల్లా కోశాధికారి ఆశన్నగారి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతిని ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పూజల గోపికృష్ణ

నవతెలంగాణ-సిద్దిపేట



నిరుద్యోగ భృతిని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పూజల గోపి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు ఫిబ్రవరి 6న అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు బకాయిపడ్డ 4 సంవత్సరాల నిరుద్యోగ భృతిని విడుదల చేయాలని డిమాండ్‌తో జిల్లా కలెక్టర్ ఆఫీసుల ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి, వినతిపత్రం ఇవ్వాలని కోరగా, పోలీసుల ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేశారన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు వాహబ్ పాల్గొన్నారు.

తిమ్మాపూర్ పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ

నవతెలంగాణ-జగదేవపూర్



మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలకు ఫ్రెండ్స్ టీచర్స్ అసోసియేషన్ ఎఫ్‌టీఏ సుమారు రూ. 16 వేల విలువ గల మైక్ సెట్‌ను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్‌టీఏ వ్యవస్థాపక అధ్యక్షులు కాశీనాథ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి ఫ్రెండ్స్ టీచర్ అసోసియేషన్ ప్రభుత్వ పాఠశాలలకు సుమారుగా రూ. 6 లక్షల రూపాయల విలువచేసే బోధనాభ్యాసన సామాగ్రిని అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు ఎఫ్‌టీఏ అందిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎఫ్‌టీఏ కార్యదర్శి ఇబ్రహీం, స్థానిక నాయకులు శ్రీశైలం, సభ్యులు కుకునూరి శేఖర్ రామకృష్ణారెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి రెడ్డి, ప్రభాకర్ గణేష్, భాస్కరాచారి, కనకయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయినుంచి బీజేపీని బలోపేతం చేస్తాం

నవతెలంగాణ-గజ్వేల్



మండలంలోని ప్రతి గ్రామంలో బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని బీజేపీ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అన్నారు. శనివారం గజ్వేల్ మండల బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ ఎదుగుదలకు ప్రతి కార్యకర్త కష్టపడాలన్నారు. గజ్వేల్ గడ్డపై కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యాంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మండల ఇన్‌చార్జి ఏల్లు రాంరెడ్డి, రాష్ట్ర నాయకులు గురువరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సాయి, కో కన్వీనర్లు సురేష్, మహేష్ మండల నాయకులు రాజు, వెంకట్ గౌడ్, స్వామి నవీన్ రామకంత్ రమేష్ గౌడ్, అనిల్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ములుగు



నర్సాపూర్ గ్రామానికి చెందిన తపట్ల ఆంజనేయులు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి వెంట మండల పార్టీ అధ్యకులు వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, వైస్ చైర్మెన్ కోడూరు భూపాల్ రెడ్డి, ఎంపీపీ లావణ్య అంజన్ గౌడ్, ఎంపీటీసీ నవ్యశ్రీ రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రక్షణ కంచెల్లేని ట్రాన్స్ ఫార్మర్లు

- అధికారుల పర్యవేక్షణ లోపం ప్రజలకు శాపం

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పురపాలిక కేంద్రంలోని పలు వార్డుల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. వాటి చుట్టూ రక్షణ గోడలు లేక ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. పట్టణ కేంద్రంలోని 19వ వార్డులో గాంధీ విగ్రహం వద్ద, 15వ వార్డులో అంబేద్కర్ విగ్రహ కూడలికి సమీపంలో జనావాసాల మధ్యనున్న ట్రాన్స్‌ఫార్మర్లకు కనీసం రక్షణ కంచెను ఏర్పాటు చేయలేదు. విద్యుత్ అధికారుల పర్యవేక్షణ లోపం ప్రజల పాలిట శాపంగా మారిందని పలువురు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనావాసాల్లో ఉన్న విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ల చుట్టూ రక్షణ గోడను నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. 15వ వార్డులో పోస్ట్ ఆఫీస్ నుంచి దుంపలపల్లి వెళ్ళే రోడ్డులో గల ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇక్కడి నుంచి తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పోలీస్ అభ్యర్థులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్

నవతెలంగాణ-సిద్దిపేట



కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ అసెంబ్లీ ముందు తమ గోడు వెళ్లబోసుకుంటే ప్రభుత్వం అభ్యర్థులపై కేసులు పెట్టడం సరికాదని, అభ్యర్థులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు అభ్యర్థులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని వాపోయారు. అన్ని జిల్లాల్లో నిరసనలు చేపట్టినా సమస్య పరిష్కారం కాలేదని, అసెంబ్లీ ముందు అభ్యర్థుల గోడు వినిపించడానికి వెళితే, పోలీసులు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. పోలీసు అభ్యర్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

- క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణ లక్ష్యం
- సూరజ్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ అనిత్ కుమార్

నవతెలంగాణ-వర్గల్



భయంకరమైన క్యాన్సర్ వ్యాధిని ముందు చూపు, అప్రమత్తతోనే నివారించవచ్చని గ్రీన్ లైఫ్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ దేవేందర్, సూరజ్ బిల్డ్ కాన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు మేనేజర్ అమిత్ కుమార్, సేఫ్టీ మేనేజర్ కేసీ షాజీ, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా శనివారం గౌరారం రాజీవ్ రహదారిపై కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రముఖ కంపెనీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా తమ సంస్థ అన్ని రకాలుగా చేయూతనందిస్తుందని పేర్కొన్నారు. మంచి జీవన విధానం, మంచి ఆహారపు అలవాట్లతో క్యాన్సర్ వ్యాధికి దూరంగా ఉండవచ్చని తెలిపారు. కార్మికులు పొగాకు, తంబాకు సిగరెట్లకు దూరంగా ఉండాలని, మద్యం అలవాట్లు మానుకోవాలని సూచించారు. వయసుతో సంబంధం లేదని, మానవ శరీరంలోని అన్ని భాగాలకు క్యాన్సర్ సోకవచ్చని చెప్పారు. ముఖ్యంగా గొంతు, బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ, పెద్ద పేగు, థైరాయిడ్, కిడ్నీ, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రాశయం తదితర అవయవాలకు క్యాన్సర్ సోకే ప్రమాదం ఉందన్నారు. విపరీతమైన అలసట, ఆకలి తగ్గడం, మూత్రవిసర్జన సమయంలో నొప్పి, మూత్రంలో రక్తం తదితర ఆరంభ సమయంలో కనిపిస్తాయని చెప్పారు. చెడు అలవాట్లు లేనప్పటికీ కూడా వంశపారంపర్యంగా కూడా క్యాన్సర్ వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. సంస్థ ప్రతినిధులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



నవతెలంగాణ-నంగునూరు : నంగునూరు మండలంలోని మైసంపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ నెల 2న ప్రారంభమైన మహోత్సవాలు 7వ తేది వరకు నిర్వహించ నున్నట్లు గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. శనివారం యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట కళాన్యసము, క్షేత బలి, ద్రుక్పలి, నేత్రోద్మీలనము, సర్వదర్శనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాప అరుణా రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గంధమాల స్వరూప రాజెల్లయ్య, ఉపసర్పంచ్ పిల్లి స్వప్న రవీందర్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చిక్కుడు యాదయ్య, పురోహితులు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నోటీసులిచ్చే బాంకులపై చర్యలు తీసుకోవాలి

- రుణమాఫీ కాలేదని రైతులకు బ్యాంకు అధికారులు నోటీసులు
- మండలంలో రోడ్ల పరిస్థితి దారుణం
- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

బ్యాంకు అధికారులు రైతులకు నోటీసులు పంపడం ధారుణమని, రైతులకు నోటీసులు పంపిన బ్యాంకులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి శనివారం మండలంలోని కాన్గల్, గుడికందుల గ్రామాల్లో ఇంటింటికి పాదయాత్రతో ప్రజలను కలుస్తూ వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఆయా గ్రామాల గ్రామ కమిటీలు శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రుణమాఫీ అవుతుందని రైతులు పంట రుణాలు చెల్లించక పోవడంతో వడ్డీలు పెరిగి రైతులకు పెనుభారమైందన్నారు. నాలుగేళ్ల గడిచినా రుణాలు మాఫీ చేయకుండా జాప్యం చేయడంతో బ్యాంకులు రైతు లకు నోటీసులు జారీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రణమాఫీ చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు గ్రామాల్లో అవస్థలు పడుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని, నిత్యావసర ధరలు పెంచుతూ సామాన్యులను రోడ్డున పడేస్తున్నారని గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పులు రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తే ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. శ్రీనివాస్ రెడ్డి చేపట్టిన పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీలు అనుమాండ్ల కాడి కిష్టారెడ్డి, కర్నాల శ్రీనివాస్‌లు మద్దతు తెలిపారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రేపాక తిరు పతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు భూపా ల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడికే స్వామి యాదవ్, సీనియర్ నాయకులు పిట్ల సత్తయ్య, పాతురి వెంకటస్వామి గౌడ్, నాయకులు స్వామి గౌడ్, బషీర్, నరేష్, సంతోష్ రెడ్డి, శ్రీకాంత్, హన్మంత రెడ్డి, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలకు కాళేశ్వర జలాలు



- స్వరాష్ట్ర సాకార ఫలితమే
- కాళేశ్వరం నీళ్లతో దుబ్బాక సస్యశ్యామలం
- తొగుటలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-తొగుట

తెలంగాణ వస్తే ఏం వస్తుందన్నోళ్లకు నేడు పంట పొలాలకు కాళేశ్వరం ప్రాజెక్టు గోదావరి నీళ్లు వస్తున్నాయని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ మండలంలో కొడకండ్ల సమీపంలో మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలు కూడవెల్లి వాగులోకి శుక్రవారం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి విడుదల చేసిన విషయం తెలిసిందే. మండల పరిధిలోని చందాపూర్ సమీపంలో చెక్ డ్యాం వద్ద గోదావరి జలాలు పారుతున్న సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ స్వరాష్ట్రం సాధించిన ఫలితమే నేడు ఎక్క డో ఉన్న గోదావరి జలాలను మన చెరువు, కుంటల్లోకి, వాగు, వంకల్లోకి గండు కరువులో నింపు కుంటున్నామన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలకు నేడు కూడ వెల్లి వాగులో ప్రవహిస్తు న్న గోదావరి నీళ్లే సమాధా నం చెపుతున్నాయన్నా రు. పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్యలు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత ప్రజలు సంతోషంగా ఉంటున్నారని, తెలంగాణ తరహా అభివృద్ధి, సంక్షేమం దేశమంతటా అందించడానికే బీఆర్ఎస్ పార్టీని సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారన్నారు. కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేసిన సీఎం కేసీఆర్,మంత్రి తన్నీరు హరీశావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి జలాలకు పూలు చల్లి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు నర్సింహులు, ఎంపీటీసీ ఎల్పుల స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, బిక్కనూరి శ్రీశైలం, మంగ నర్సింహులు, మెట్టు స్వామి, చంద్రా రెడ్డి, సుతారి రమేష్, బక్క కనకయ్య, గంట రవీంద ర్, దేవు నూరి పోచయ్య, నర్సెట్టి మల్లేశం, అనిల్, అరుణ్ కుమార్, సుభాష్ పాల్గొన్నారు.

సీఎం హామీ నిలబెట్టుకోవాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ 2014లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో డబుల్ బెడ్ రూమ్ జాబితాలో ఇల్లు లేని నిరుపేదలతో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 వేల ఇండ్లు నిర్మించి ఇస్తానని ఎనిమిది సంవత్సరాల క్రితం హామీ ఇచ్చారని కేవలం 1250 ఇండ్లు డబ్బులు నిర్మించి ఇప్పుడు పేదల మధ్య ఘర్షణ సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు. 2009 నుంచి ఇప్పటి వరకు దరఖాస్తు పెట్టుకున్న వారందరికీ ఇల్లు ఇచ్చేలా చూడాలని ఆయన కోరారు. రెవెన్యూ అధికారులు విడుదల చేసిన డబుల్ బెడ్ రూమ్ జాబితాలో ఇల్లు ఉన్న వారికే అది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే దక్కినట్లు ఆయన విమర్శించారు. స్థానిక పోలీసులు నర్సారెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. సాయంత్రం సొంత పూచికత్తుపై వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజు, రాములు. శ్రీనివాస్ పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులకు బిల్లులు డ్రా

- పీఏసీఎస్ డైరెక్టర్ ఆరోపణ

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనానికి మరమ్మతులు చేయాల్సి ఉండడంతో పాలక మండలి అనుమతితో సహకార సంఘం భవనానికి పైకప్పుతోపాటు ఇతర మరమ్మతుల కోసం సుమారు రూ.2 లక్షలు వెచ్చించి పూర్తి చేయాలని గతంలో తీర్మానం చేశారు. తీర్మానం మేరకు పనులు పూర్తయ్యాక బిల్లులు రికార్డ్ చేయాలి తప్ప పనులు పూర్తికాకముందే అసంపూర్తిగా ఉన్నప్పుడు పీఏసీఎస్ సిఈఓ కిషన్ రూ.1.97 లక్షల బిల్లులు చేసినట్టు డైరెక్టర్ వెలుగల శ్రీనివాస్ ఆరోపించారు. పనులు పూర్తి కాకుండా ఎంబి ఎలా రికార్డ్ చేసి బిల్లులు ఎలా చెల్లిస్తారని కిషన్‌ను శనివారం శ్రీనివాస్ నిలదీయగా డైరెక్టర్లు అందరూ కలిసి చేసిన తీర్మానం మేరకే బిల్లులు చెల్లించానన్నారు. స్లాబు పైన రేకులు వేసి స్లాబు రిపేర్ చేయకుండా బిల్లులు డ్రా చేయడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎక్కడైనా రిపేర్ వస్తే స్లాబ్‌కు రిపేర్ చేస్తారు కానీ స్లాబ్‌పైన వింతగా రేకులు వేయడం ఎంటన్నారు.

డీసీఓ ఆదేశాల మేరకే బిల్లులు చెల్లించా: సీఈఓ కిషన్

పనులు పూర్తి కాకుండా బిల్లులు ఎలా చెల్లిస్తారని డైరెక్టర్ చేసిన ఆరోపణపై సీఈవో భూనాద్రి కిషన్ ను వివరణ కోరగా డీసీఓ ఆదేశాల మేరకే బిల్లులు చెల్లించానని, అయినా దాదాపు పనులు పూర్తి అయ్యాయని తెలిపారు.

నేడు సీఎం కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ సీజన్ 3 మ్యాచ్‌ల డ్రా

నవతెలంగాణ-సిద్దిపేట : సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా మంత్రి హరీశ్ రావు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ ట్రోఫీ సీజన్-3లో భాగంగా ఆదివారం ఉదయం 10 గంటలకు క్రికెట్ స్టేడియం ముందు ఉన్న దర్గా హాలులో డ్రా తీయనున్నామని నిర్వాహకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, కలకుంట్ల మల్లికార్జున్‌లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, అన్ని జట్ల కెప్టెన్‌లు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

రామానుజన్ టాలెంట్ టెస్ట్‌లో సెయింట్ మేరీస్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రతిభ కనబరచడంలో సెయింట్ మేరీ విద్యార్థులు ముందంజలో ఉంటారని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ 2022 రామానుజన్ టాలెంట్ టెస్ట్ జాతీయస్థాయిలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీల్లో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు జస్మిత రెడ్డి, వైష్ణవి, హర్షవర్ధన్, సాధించగా, రెండవ ర్యాంకు సహనాశ్రీ, లీల, మనస్విన్ రెడ్డి, ఐశ్వర్య, చైత్ర, మోక్షిత సాధించారన్నారు. మూడవ ర్యాంకు సంజన, సాయి సుహాస్, సాయి మనోజ్, చరణ్ తేజ, రవి త్రయని, మాన్విక, సాయి సుమన్దికా గౌడ్, ప్రణీక్ విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ రాయప్ప ప్రశంసా పత్రం, మెమెంటోతో సత్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు కుర్చీలు అందజేత



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ వార్డుకు చెందిన ఎండి జహంగీర్ సీఐ మున్నూరు కృష్ణ సమక్షంలో దుబ్బాక పోలీస్ స్టేషన్‌కు 10 కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా జహంగీర్‌ను సీఐ కృష్ణ అభినందించారు. ఎండి మెహబూబ్, ఎల్లారెడ్డి, సుధీర్ రెడ్డి, రాజు అన్నారు.

అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న లారీ



నవ తెలంగాణ-దుబ్బాక

లారీని నడుపుతున్న డ్రైవర్ నిద్రమత్తు వలన అదుపుతప్పి రోడ్డు పక్కనున్న చెట్టుకు ఢీకొనడంతో లారీ ముందు భాగం దెబ్బతిని డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామ సమీపంలో శనివారం వేకువ జామున 3 గంటల ప్రాంతంలో జరిగింది. 108 సిబ్బంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా టేక్మాల్ మండలానికి చెందిన సయ్యద్ ఇమామ్ (61) తన సొంత లారీలో గోదావరిఖని నుంచి సంగారెడ్డికి ఇసుకను తీసుకెళుతున్న క్రమంలో దుబ్బాక మండల పరిధిలోని సిద్దిపేట-రామాయంపేట రహదారిలో చిట్టాపూర్ వద్ద లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ ముందు భాగం దెబ్బతినగా డ్రైవర్ ఇమామ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే ఘటన స్థలికి చేరుకున్న 108 సిబ్బంది బాధితుడికి చికిత్స అందించారు. భూంపల్లి పోలీసులు కేసు నమోదు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు.

ఉచిత హెల్త్ కార్డుల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

హైదరాబాద్‌కు చెందిన ముజ్తబా హెల్పింగ్ ఫౌండేషన్, మిల్లతే ఇస్లామియా వెల్ఫేర్ సొసైటీ సిద్దిపేట సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన హెల్త్ కార్డులను ఈ నెల 7న స్థానిక మదినా ఫంక్షన్ హాల్‌లో పంపిణీ చేయనున్నామని ఆ సొసైటీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్ తెలిపారు. శనివారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక మంచి ఆలోచనతో ప్రజలకు ఎలాంటి ఖర్చు లేకుండా, కార్పోరేట్ ఆసుపత్రులతో సంప్రదించి సంస్థ ఆధ్వర్యంలో హెల్త్ కార్డులను రూపొందించామని తెలిపారు. వివరాలకు 9441046971, 9912138 292 ఫోన్ నెంబర్‌లలో సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో సభ్యులు జలాలుద్దీన్ గౌరీ, వాజీద్, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక అభివృద్ధి కొత్త ప్రభాకర్ రెడ్డితోనే సాధ్యం



నవతెలంగాణ-తొగుట

దుబ్బాక నియోజకవర్గ ఎంపీ, సిద్దిపేట బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచా యతీకి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సీఎం కేసీఆర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య , ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సహకారంతో మెదక్ పార్ల మెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి నియోజక వర్గంలోని ప్రతి గ్రామపంచాయతీకి రూ 10 లక్షల మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమలు కొమురయ్య,పిఏసీఎస్ చైర్మన్ కె.హరికృష్ణ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, సర్పంచ్ బొడ్డు నర్సింలు, టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సిలివేరి మల్లారెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ బక్క కనకయ్య, బీఆర్ఎస్ నాయకులు చంద్ర రెడ్డి, మల్లేశం,శ్రీశైలం,మంగ నర్సింలు, పిఏసీఎస్,ఏఎంసి డైరెక్టర్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

- గఢా అధికారి ముత్యంరెడ్డి
- అభివృద్ధిలో తెలంగాణ ఐకాన్
- ఏఎంసి చైర్మన్ మదాసు శ్రీనివాస్

నవతెలంగాణ-జగదేవపూర్

ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని గఢా అధికారి ముత్యంరెడ్డి, ఎంపీపీ బాలేశం గౌడ్ అన్నారు. శనివారం మండల కార్యాలయంలో ఎంపీపీ బాలేషంగౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ట్రాన్స్‌కో ఏఈ రాజేంద్రప్రసాద్ తమ నివేదికను చదవగా జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి జోక్యం చేసుకుని గ్రామాల్లో కరెంటు సమస్యలు లేకుండా చూడాలని కోరారు. ఇటిక్యాల సర్పంచ్ చంద్రశేఖర్ తమ గ్రామంలో బీనామి రైతుల పేర్లతో డిడి కట్టడం వల్ల బిల్లుల విషయంలో ఇతర రైతులు కరెంటు కష్టాలు పడడం జరుగుతుందని సభ దృష్టికి తీసుక వచ్చారు. వెంటనే ఏఈ స్పందించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పీర్లపల్లి ఎంపిటీసీ మహేందర్ రెడ్డి గ్రామంలో 199 సర్వే నంబర్‌లో రైతులకు కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తీసుకరాగా తహశీల్దారు రఘువీరారెడ్డి స్పందించి ఆ భూమిలో నుంచి త్రీబుల్ ఆర్ కు కొంత భూమి పోతుందని, మిగిలిన భూమిని పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామని చెప్పారు. అలాగే జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి గొల్లపల్లి గ్రామంలో 49 సర్వే నంబర్ గల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని చర్యలు తీసుకోవాలని కోరారు. తిగుల్ గ్రామ సర్పంచ్ భానుప్రకాష్ రావు గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం పూర్తి కోసం కోరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని గడా అధికారి హామి ఇచ్చారు. అలాగే జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఎంపిటీసి స్రవంతి వట్టిపల్లి నుంచి సాల్వాపూర్ వరకు రోడ్డు గుంతలమయంగా ఉందని, డబుల్ రోడ్డు మంజూరు చేయాలని సభ దృష్టికి తీసుకరాగా పీఆర్ ఏఈ దేవయ్య స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకపోతామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా జగదేవపూర్ మండలం అన్ని గ్రామాల్లో చెరువులను నింపాలని కోరారు. అనంతరం ఏఎంసి చైర్మన్ మదాసు శ్రీనివాస్, గఢా అధికారి ముత్యంరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్ వర్మ, తహశీల్దారు రఘువీరా రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ చైర్మన్ రంగారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షుడు భగవాన్, కొండపోచమ్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటీసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు ఎక్బల్, వివిధ శాఖల అధికారులు ఉదయ్ భాస్కర్ రెడ్డి, శ్వేత, లక్ష్మీ, వసంతరావు, ఆనంద్, రాజేంద్రప్రసాద్, శ్వేతా, దీపాంజలి, దేవయ్య, ఎంపిటీసిలు మహేందర్ రెడ్డి, మంజుల మహేందర్ రెడ్డి, రమ్యరవి, స్రవంతి శివకుమార్, కావ్యదర్గయ్య, మహేష్ యాదవ్, సర్పంచ్ లు యాదవ్ రెడ్డి, చంద్రశేఖర్, భానుప్రకాష్ రావు, కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.



అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం

గ్రామాల అభివృద్ధి లక్ష్యం
ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మిరుదొడ్డి

అన్ని వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మాయమాటలు చెప్పి మోసం చేసే నాయకులను ప్రజలు విశ్వసించవద్దని సూచించారు. శనివారం మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. గ్రామంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపి శంకుస్థాపన చేశారు. అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యులతో కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మాయమాటలు చెప్పి మోసం చేసే పార్టీలకు ప్రజలు ఆకర్షితులు కావద్దన్నారు. అనంతరం వివిధ కుల సంఘాలకు చెందిన సభ్యులు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి, జెడ్పిటిసి లక్ష్మీ లింగం, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు కిష్టయ్య, బాల నరసింహులు, శంకర్ , కో ఆప్షన్ సభ్యులు హైమద్, సర్పంచ్ దిలీప్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి మహిళా అధ్యక్షురాలు సుజాత, టిఆర్ఎస్ నాయకులు బాపురెడ్డి భూపతి గౌడ్ ఎంపీటీసీలు పలువురు పాల్గొన్నారు.



జిల్లా కోర్టు కాంప్లెక్స్ కంటి వెలుగు శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-సంగారెడ్డి : జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ జి. సుదర్శన్ ప్రారంభించి కంటి పరీక్షలు చేయించుకున్నారు. న్యాయ మూర్తులు, న్యాయ వాదులు, కోర్టు సిబ్బందికి కంటి పరీక్షలు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రి దేవి తెలిపారు. శిబిరంలో మొత్తం 153 మందికి కంటి పరీక్షలు చేసినట్లు తెలిపారు. కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ డా. భాస్కర్, డా.శశికర్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ కేటాయించా లని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ అన్నారు. శనివారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి విద్యా రంగంపై ప్రభుత్వాలు సరైన బడ్జెట్ కేటాయించడం లేదని విమర్శించారు. ఈ నెల 6న ప్రవేశపెట్టే ఆర్థిక బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు సంగెం మధు, నాయకులు మాలోత్ చందు, తిరుపతి, అవినాష్, శ్రీనివాస్, రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా చిరంజీవి




నవతెలంగాణ-కోహెడ : మండలంలోని నాగసముద్రాల గ్రామ మత్స్య సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా అప్పిస చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో డైరెక్టర్లుగా గెలిచిన వారితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మౌటం వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా అప్పిస సంపత్, కార్యదర్శిగా బైరి సాయిలు, కోశాధికారిగా రాజమల్లయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన కార్యవర్గాన్ని కుల సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఎన్నికల పర్యవేక్షకుడిగా పి.సతీష్ రెడ్డి వ్యవహరించారు.

మహిళల రక్షణపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్, కేజీబీవీ పాఠశాలలో శనివారం హుస్నాబాద్ షీ టీం ఏఎస్ఐ మల్లేశం విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, పోక్సో చట్టం, బాల్య వివాహాల, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ఉమెన్ షీటీమ్ స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ యొక్క ప్రాముఖ్యత ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీం ఏఎస్ఐ మల్లేశం మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా బాల బాలికల రక్షణ మహిళల రక్షణపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ నెంబర్ 8333998699, షిటీమ్ వాట్సప్ నెంబర్ 7901640473, 9494639498 ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రజిత, కానిస్టేబుల్ దుద్యా నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాల పెంపుదల పట్ల హర్షం



నవతెలంగాణ-కోహెడ

ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వెయ్యి రూపాయల నుంచి 3 వేలకు వేతనాలు పెంచడం పట్ల జిల్లా అధ్యక్షురాలు పొన్నాల భారతవ్వ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆమె మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాదులో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వేతనాలు పెంచిన జీవోను మధ్యాహ్న భోజన కార్మికులకు అందించినట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా మధ్యాహ్నం భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సీఎం కేసీఆర్, మంత్రులు వేతనాల పెరుగుదలకు సహకరించినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 600 రాష్ట్ర ప్రభుత్వం రూ.2400లను అందిస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.